

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

శుక్రవారం 14 జులై 2023

15న ఇంటర్ స్పాట్ ప్రవేశం

నవతెలంగాణ -భువనగిరి

జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ఇంటర్ మొదటి సంవత్సరంలో ఏర్పడిన పరిమిత ఖాళీలను ఈ నెల 15న స్పాట్ ద్వారా ప్రవేశం కల్పించనున్నట్టు ప్రాంతీయ సమన్వయ అధికారి రజిని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలేరులోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో స్పాట్ ప్రవేశాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఉదయం 11 గంటల లోపు హాజరుకావాలని కోరారు. భువనగిరి గురుకుల కళాశాలలోని పరిమిత ఖాళీలను 10వ తరగతిలో 8.5 జీపీఏ మార్కులు పొందిన విద్యార్థులతో మాత్రమే నింపనున్నట్టు పేర్కొన్నారు. సప్లమెంటరీ లో పాసైన విద్యార్థులు అనర్హులని తెలిపారు.

ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

- జిల్లా వ్యవసాయ అధికారిణి అనురాధ

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

పత్తి సాగుకు ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయ అధికారిణి కురుమల్ల అనురాధ సూచించారు. గురువారం స్థానిక ఏఓ ఉమారాణితో కలిసి మండలంలోని సర్వేలు,లింగవారి గూడెం గ్రామాల్లో రైతులు సాగు చేసిన పత్తి పంటలను పరిశీలించారు. రైతులు ప్రత్యామ్నాయ పంటలైన జొన్న,కందులు వంటి పంటలు సగు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎరువుల విక్రయ కేంద్రాలు,డీలర్ షాపుల వద్ద ఎరువుల నిల్వలు,ఈపాస్ ద్వారా విక్రయాలను పరిశీలించారు. ఆమె వెంట లింగవరిగుడెం సర్పంచ్ కట్టెల సురేష్,ఏఈఓ కే.రవితేజ, వీఆర్ఏ వెంకన్న ఉన్నారు.

సేద్యంలో ఉన్న రైతులకు..
పోడు హక్కు పత్రాలివ్వాలి

- పోడు భూములను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

సేద్యంలో ఉన్న రైతులందరికీ పోడు హక్కు పత్రాలు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. మిర్యాలగూడ మండలం అన్నారం గ్రామపంచాయతీ గద్దగూడు తండాలో సేద్యంలో ఉన్న పోడు భూములను గురువారం ఆయన రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలో రైతులు దాదాపు 20 సంవత్సరాల నుండి సేద్యం చేస్తున్న భూములకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోడు హక్కు పత్రాలు ఇవ్వలేదని, వెంటనే రైతులకు పోడు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దాదాపు 15, 20 సంవత్సరాల నుండి ఇక్కడి రైతాంగం అడవి భూములను వ్యవసాయానికి అనుకూలంగా మలుచుకొని వ్యవసాయం చేసుకుంటూ జీవితాలను గడుపుతున్నారని, ఇటువంటి వారిని గుర్తించి పోడు హక్కు పత్రాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. కొంతమందికి మాత్రమే పోడు హక్కు పత్రాలు ఇచ్చి ఈ గ్రామంలో ఎవరికీ ఇవ్వకపోవడం చాలా అన్యాయమన్నారు. పోడు హక్కు పత్రాలు ఇవ్వకపోయేసరికి అటవీ అధికారులు వేధింపులకు గురి చేసే అవకాశం ఉందని, దీనివల్ల రైతులు మానసిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోడు వ్యవసాయం చేస్తూ ఉన్నప్పటికీ అలా వ్యవసాయం చేస్తున్న రైతాంగం దగ్గర నుండి దరఖాస్తులు



స్వీకరించిన అధికారులు వాటిని ఆన్‌లైన్ చేయలేకపోవడంతో ఈ మండలంలో చాలామంది రైతులు అన్యాయానికి గురయ్యారని పేర్కొన్నారు. ఇప్పటికైనా తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు స్పందించి అన్నారం గ్రామపంచాయతీలో ఉన్న గద్దగూడు తండా వాసులకు పోడుహక్కు పత్రాలు ఇవ్వాలని, లేకపోతే భవిష్యత్తులో రైతాంగ ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రవి నాయక్, మండల నాయకులు అప్పారావు, కాంతారెడ్డి, విజయ్, బాలునాయక్, తండావాసులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను ప్రజలే కాపాడుకోవాలి

- ఉపాధ్యాయ ఎమ్మెల్యే అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ- మోతే

ప్రభుత్వ పాఠశాలలను ప్రజలే కాపాడుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని రావి పహాడ్ గ్రామంలో నరసింహారావు అధ్యక్షతన రచ్చబండ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద తల్లిదండ్రులు విద్య కోసం ప్రయివేటు పాఠశాలలకు తమ పిల్లలను పంపి అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు చేసి కుటుంబాలు ఆర్థికంగా దిగజారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులు ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చక్కని సౌకర్యాలు కల్పించి విద్యార్థులను ఆకర్షించేలా మార్గాలను కనుగొనాలన్నారు. పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలోనే నిష్ణాతులైన ఉపాధ్యాయులు విద్యను నాణ్యతగా బోధిస్తారని తల్లిదండ్రులకు సూచించారు. ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి శ్యాములేటి కోటేష్



ఉపసర్పంచి కాకి మోహన్ రెడ్డి మండల విద్యాధికారి కే.గోపాల్ రావు తెలంగాణ పౌర స్పందన వేదిక జిల్లా అధ్యక్షులు ధన మూర్తి ఉపాధ్యక్షులు కె.మంగ ఝాన్సీ హెచ్ఎం మోతిలాల్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పాపిరెడ్డి ,యూటీఎఫ్ నాయకులు సిహెచ్.వీరారెడ్డి ,సీనయ్య, నరేందర్, అనిల్ ,శ్రీను, రమేష్, ప్రసాద్, వివి రమణ, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

జీవో 60 ప్రకారం కార్మికుల వేతనాలు అమలు చేయాలి

- జీవో నెంబర్ 51 ని రద్దు చేయాలి :పాలడుగు సుధాకర్

నవతెలంగాణ- మోతే



గ్రామపంచాయతీ కార్మికుల వేతనాల పెంపు కోసం జీవో నెంబర్ 60 ని పగడ్బందీగా అమలు చేయాలని జీపీ ఉద్యోగ, వర్కర్స్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం 8వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెనుద్దేశించి ఆయన మాట్లాడుతూ కార్మికుల పని భారం పెంచే జీవో నెంబర్ 51 మల్టీ పర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ జేఏసీని చర్చలకు పిలిచి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని డిమాండ్ చేశారు. కార్మికులను పర్మినెంట్ చేస్తామని వేతనాలు పెంచుతామని ముఖ్యమంత్రి గతంలో అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాటలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్షులు రాంబాబు , జీపీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చిట్యాల రవిచంద్ర నాగరాజు వెంకటేశ్వర్లు ఎల్లయ్య ఉపేందర్ , కార్మికులు పాల్గొన్నారు

వృథాగా వాటర్ ఫిల్టర్లు

- నార్కట్‌పల్లి పీహెచ్‌సీలో వృథా..అక్కినపల్లిలో వృథ
- లక్షల రూపాయలు వెచ్చించిన తీరని నీటి సమస్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన సౌకర్యాలు కల్పించి వైద్యం అందిస్తామని ప్రభుత్వం వైద్య రంగానికి పెద్ద పీట వేస్తుంది. మండల పరిధిలోని నార్కట్‌పల్లి, అక్కినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సిబ్బందికి, ఆస్పత్రికి వచ్చే ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని వైద్య అధికారులు ఏడాదిన్నర క్రితం మొరపెట్టుకోవడంతో సౌకర్యాల కల్పనే లక్ష్యంతో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, ఒక్కొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి లక్ష రూపాయలు వెచ్చించి ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించి ఒక్కరోజులోనే ఆస్పత్రులకు వాటర్ ఫిల్టర్‌లను ఏర్పాటు చేశారు.

నార్కట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వృథా

ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆగ మేఘాల మీద సంబంధిత అధికారులు ప్యూరి ఫైడ్ వాటర్ ఫిల్టర్ ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చి బిగించారు. ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్‌కు కనెక్షన్ ఇచ్చేందుకు నీటిని నీలువ చేసేందుకు ట్యాంక్ ఏర్పాటు చేయాల్సి ఉంది. వాటికి నిధులు ఆస్పత్రి నుంచి పెట్టుకోవాలని అధికారులు సూచించారు. ఆరోగ్య కేంద్రంలో నిధులు లేకపోవడంతో నాటి నుంచి నేటి వరకు దిష్టిబొమ్మల దర్శనమిస్తుంది.

అక్కినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వృథా

అక్కినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది రోగుల దాహార్తిని తీర్చేందుకు ఒక లక్ష రూపాయలు వెచ్చించి ఏర్పాటుచేసిన ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ సంవత్సర కాలం పాటు కొనసాగింది. వాటర్ ఫిల్టర్ ఫిల్టర్ క్యాండిల్ మార్చాల్సిన సమయం ఆసన్నం కావడంతో ఫిల్టర్లు క్యాండిల్స్ మార్చడానికి రూ.15,000 వెచ్చించాల్సి ఉంది. ఫిల్టర్ మార్చాలని వైద్యాధికారి సంబంధిత అధికారులకు తెలియజేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో ఆస్పత్రి నుంచి నిధులు వెచ్చించి నూతన క్యాండిల్స్ కొనుగోలు చేయలేక వాటర్ ఫిల్టర్ వృథాగా ఉండిపోయింది.





లక్షల రూపాయలు వెచ్చించిన తీరని నీటి వృథ..

ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలో మంచినీటి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో లక్షల రూపాయలు వెచ్చించిన లక్ష్యం నెరవేరలేదు. నెలకు వెయ్యి రూపాయల వరకు ఖర్చుచేసి నీటిని కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. నార్కట్‌పల్లి ఆరోగ్య కేంద్రంలో 25 వేల రూపాయలు ఖర్చు చేస్తే వృధాగా ఉన్న వాటర్ ఫిల్టర్ వినియోగంలోకి వస్తుంది. ఆదేవిధంగా అక్కనిపల్లిలో పదివేల రూపాయలు వెచ్చిస్తే వాటర్ ఫిల్టర్ వినియోగంలోకి వస్తుంది.

రూ.25 వేలు వెచ్చిస్తే వినియోగంలోకి వస్తుందన్నారు
నార్కట్‌పల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి బీ.అరుంధతి

ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కృషితో లక్ష రూపాయలు వెచ్చించి ఫిల్టర్ ఏర్పాటు చేసినప్పటికీ కనెక్షన్ ఇచ్చేందుకు వాటర్ లైన్, ట్యాంక్ ఏర్పాటు కోసం 25వేల రూపాయలు ఖర్చు చేయాలని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రంలో నిధులు లేక అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నప్పటికీ నిధులు కేటాయించకపోవడంతో వాటర్ ఫిల్టర్ వృధాగా ఉంది.

ఫిల్టర్ క్యాండిల్స్ మార్చాల్సి ఉంది
అక్కినపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీనివాస్

ఎమ్మెల్యే కృషితో ఏర్పాటైన ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ సంవత్సరం తర్వాత ఫిల్టర్ క్యాండిల్స్ మార్చాల్సి ఉండగా దానికి అయ్యే ఖర్చు 15వేల రూపాయలు అవుతుంది. ఆరోగ్య కేంద్రంలో సరిపడా నిధులు లేక నూతన క్యాండిల్స్ మార్చలేకపోతున్నాం. తద్వారా వాటర్ ఫిల్టర్ వినియోగంలోకి రాక వృధాగా ఉంది. ఈ విషయాన్ని పైఅధికారులకు తెలియజేసినప్పటికీ నిధులు కేటాయించడం లేదు.

కోమటిరెడ్డి రాజీనామాకు నేను రెడీ...

- నువ్వు సిద్ధమా....? - ఎమ్మెల్యే భాస్కర్‌రావు ప్రతి సవాల్
- కోమటిరెడ్డి సవాల్‌పై స్పందించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ

రైతాంగానికి 24గంటల ఉచిత విద్యుత్ అందించే విషయంలో బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మధ్య మొదలైన రచ్చ... సవాళ్ళు.. ప్రతి సవాళ్ళతో రగులుతూనే వుంది. తాజాగా గురువారం మిర్యాలగూడ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి సవాల్ విసిరారు. ఇటీవల ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాష్ట్రంలో ఏ సబ్ స్టేషన్‌లో రైతంగానికి 24 గంటల కరెంటు ఇచ్చిన దాఖలాలు లేవని, మంత్రి కేటీఆర్ వస్తే నిరూపించడానికి తాను సిద్ధమని సవాల్ విసిరిన నేపథ్యంలో... దానికి ప్రతిగా ఎమ్మెల్యే భాస్కరరావు స్పందిస్తూ మాటకు కట్టుబడి కోమటిరెడ్డి నిరూపిస్తే రాజీనామాకు తాను సిద్ధమని, నిరూపించ లేకపోతే రాజీనామాకు కోమటిరెడ్డి సిద్ధమా అంటూ ప్రతి సవాల్ విసిరారు. గురువారం పట్టణంలోని విశ్వకర్మల కమ్యూనిటీ భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సరికొండ మధుసూదనాచారి, శాసనమండలి కోటిరెడ్డిలతో కలిసి మాట్లాడారు. కనీస అవగాహన లేని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి 12 గంటలకు మించి ఏ సబ్ స్టేషన్‌లో కరెంటు రావడం లేదంటూ మాట్లాడటం, మంత్రి కేటీఆర్‌కు సవాలు విసరటం అవివేకమన్నారు. వెంకట్ రెడ్డి స్థాయికి కేటీఆర్, కెసిఆర్ లు అవసరం లేదని, ఈ జిల్లాలోని ఎమ్మెల్యేగా తాను సిద్ధమన్నారు. నియోజకవర్గంలో ఏ సబ్ స్టేషన్‌లో నిరూపించాలో చెప్పలని ఛాలెంజ్ చేశారు. ప్రతి సబ్ స్టేషన్‌లో కరెంటు ఎన్ని గంటలు సరఫరా అయ్యే విషయం రికార్డెడ్‌గా ఉంటుందని, అదీ చాలకపోతే హైదరాబాద్‌లోని ట్రాన్స్ కో సీఎండి చాంబర్‌లో పూర్తి సమాచారం ఉంటుంది చూసుకోవాలన్నారు. ఒకపక్క పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు 3గంటలు చాలంటారు. మరోపక్క కాంగ్రెస్ నాయకులు ఇలా అసత్యాలు మాట్లాడుతారు.. రాష్ట్ర రైతాంగం కాంగ్రెస్ వారి కపట బుద్ధిని గమనిస్తుందంన్నారు.



లక్ష్మమ్మకు నివాళులర్పించిన చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సానుభూతి పరురాలు కొంపల్లి లక్ష్మమ్మ(75) మరణించారు. వట్టిమర్తి గ్రామానికి గురువారం సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు వెళ్లి లక్ష్మమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, పార్టీ మండల నాయకులు రాచకొండ శ్యాం సుందర్, శీలా రాజయ్య, మాజీ సర్పంచ్ బూరుగు క్రిష్ణవేణి విజయ్ కుమార్, శాఖ కార్యదర్శి బూరుగు శ్రీను, నాయకులు చింతపల్లి క్రిష్ణయ్య, కొంపెల్లి రమేష్, టీడీపీ మండల నాయకులు కొంపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ చెక్కు అందజేత

నవతెలంగాణ- వలిగొండరూరల్

మండలంలోని వెల్వర్తికి చెందిన కల్కూరి సాయికుమార్‌కు మంజూరైన రూ.2 లక్షలా 50 వేల ఎల్వోసీ చెక్కును గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి , మొగుల్ల శ్రీనివాస్, కలుకూరిరాములు,ఎమ్మే లింగస్వామి ,మాద శంకర్ గౌడ్ , నాగెళ్లయాదగిరి,బిక్షపతి ,సలీం తదితరులు పాల్గొన్నారు.

కుట్రపూరితంగానే రేవంత్ రెడ్డి

- ప్రభుత్వ విప్ ,గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

నవ తెలంగాణ -ఆలేరుటౌన్

ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక కుట్రపూరితంగానే టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అనుచిత



వ్యాఖ్యలు చేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి ఆరోపించారు. గురువారం స్థానిక ఏఎస్ఆర్ గార్డెన్‌లో వ్యసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెడితే ,వాటిని ఎత్తి వేసేందుకు కాంగ్రెస్ పార్టీ వారు చూస్తున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ పూర్తిగా వెనుకబడిపోయిందని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రైతును రాజు చేసేందుకే, కృత నిశ్చయంతో పని చేస్తున్నారన్నారు. రైతులకు ఉచితంగా 24 గంటలు ఇస్తూ పెట్టుబడి సహాయం అందిస్తూ ఆదుకుంటున్నది కేసీఆర్ మాత్రమే అని తెలిపారు. 2014లో 26 వేల ఎకరాలు మాత్రమే యసంగి పంటలు పండేదని, ప్రస్తుత యసంగిలో 1,64 వేల ఎకరాలు సాగిలోకి వచ్చిందని పేర్కొన్నారు.భారతదేశానికి అన్నం పెట్టేది తెలంగాణ మాత్రమే అని, ఇప్పుడు దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని వివరించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో కరెంటు కోతలతో అనేక సమస్యలు ఎదుర్కొన్నామని తెలిపారు. భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి అన్న మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. 2014కు పూర్వం ఎక్కడ చూసినా లోవోల్టేజ్ విద్యుత్ సమస్య ఉండేదన్నారు. రైతన్నలు ఇప్పుడిప్పుడే బాగుపడుతుంటే కాంగ్రెస్ పార్టీ ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేదన్నారు. రేవంత్ రెడ్డి బీజేపీకి కోవర్ట్ అని, తెలంగాణ ద్రోహి చంద్రబాబుకు శిష్యుడు అని అన్నారు. మాజీమంత్రి మోత్కుపల్లి నరసింహులు మాట్లాడుతూ కట్టుగా పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమన్నారు. కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆలేరు మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్యగౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతని, రైతుల కోసం ,వ్యవసాయ మార్కెట్లను బలోపేతం చేస్తున్నారని తెలిపారు. రేవంత్‌రెడ్డి రైతువ్యతిరేక వ్యాఖ్యలు తగవన్నారు. మదర్ డెయిరీ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మెన్ లింగాల శ్రీకర్ రెడ్డి , నూతన మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, వైస్ చైర్మెన్ పో రెడ్డి



శ్రీనివాసులు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. అంతకుముందు ముందు పాలశీతలీకరణ కేంద్రం నుండి వ్యవసాయకు మార్కెట్ మీదుగా ఏఎస్ఆర్ గార్డెన్ వరకు డబ్బు చప్పులతో ర్యాలీగా వెళ్లారు. ఈ సమావేశంలో జెడ్పీ వైస్ చైర్మెన్ బికు నాయక్, ఆలేరు, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మెన్లు వస్పరి శంకరయ్య , ఎరుకల సుధా మహేందర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ ఎం. మల్లేశం, వైస్ చైర్‌పర్సన్ చింతకింది చంద్రకళ మురహరి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గడ్డమీద రవీందర్, మాజీ జెడ్పిటిసి బోట్ల పరమేశ్వర్, బి ఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు పుట్ట మల్లేశం, గంగుల శ్రీనివాస్ వర్గంలోని ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు , బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం

వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్‌పర్సన్‌గా రాజపేట మండలం పారుపల్లి గ్రామానికి చెందిన, మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, వైస్ చైర్మెన్‌గా పోరెడ్డి శ్రీనివాస్, మిల్లర్స్ నుండి, మోటకొండూరు వయిస్ ఎంపీపీ ఇల్లెందుల . మల్లేశం, ఇమ్మడి రామ్ రెడ్డి, పాశ కంటి శ్రీనివాస్, కుండె సంపత్, పత్తి వెంకటేష్,కోరు కొప్పుల కిష్టయ్య, గుంటి శ్రీశైలం, భూషని వెంకటేష్, మరలా నాగరాజు, గొట్టిపర్తి బాలరాజు ,గగులోతు మూతిరామ్, ఎగ్గిడి అశోకు, ఉప్పలంచి సత్యనారాయణ గుండ్ల గూడెం, సర్పంచి ఎసి రెడ్డి మహేందర్ రెడ్డి, డైరెక్టర్లుగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ప్రమాణ స్వీకారోత్సవం జిల్లా మార్కెట్ అధికారులతో చేయించారు.



టీ 9 టికెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి : ఆర్టీసీ డీఎం

నవతెలంగాణ-దేవరకొండ

ఆర్టీసీ ప్రవేశపెట్టిన టీ 9 టికెట్లను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్‌కుమార్ అన్నారు. గురువారం ఆర్టీసీ బస్ స్టేషన్‌ను డిపో మేనేజర్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్లకు ఇటీవల సంస్థ ప్రవేశపెట్టిన టీ 9 టికెట్లపై ప్రయాణీకులకు అవగాహన కల్పించాలని పలు సూచనలు చేశారు. అనంతరం బస్సులోని ప్రయాణీకులకు టీ 9 టికెట్ ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ భారతీబాయి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీలో ఎన్నికలు నిర్వహించాలని వినతి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

టీయస్ ఆర్టీసీ రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా గురువారం ఆర్టీసీలో ఉన్న సమస్యల మీద ఆర్టీసీ జేఏసీ నాయకులు జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ..ఆర్టీసీలో ట్రేడ్ యూనియన్‌లపై ఉన్న ఆంక్షలను ఎత్తి వేసి కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలని, ప్రజల అవసరాల మేరకు బస్సుల సంఖ్యను పెంచి కొత్త నియమాలను చేపట్టాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో టీఎస్ ఆర్టీసీ జేఏసీ నాయకులు కందుల నరసింహ, నర్సి రాజు, బోడ స్వామి, నరసింహయ్య, కేఆర్. రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ పథకానికి రాజకీయ గ్రహణం

- రాజకీయ జోక్యాన్ని వెంటనే నివారించాలి
- జీఎంపీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీశైలం, జిల్లా కార్యదర్శి శంకరయ్య

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకానికి నల్లగొండ జిల్లాలో రాజకీయ గ్రహణం పట్టిందని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బండ శ్రీశైలం, జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య విమర్శించారు. గురువారం గొర్రెల పంపిణీ లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యాన్ని నివారించాలని కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ పథకాన్ని పారదర్శకంగా అమలు పరుస్తామని ఒకపక్క చెబుతూనే మరోపక్క లబ్ధిదారుల ఎంపికలోనే అక్రమాలు జరుగుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. లాటరీ పద్ధతిలో నిర్ణయించిన ప్రకారంగానే వరుస క్రమంలో ఎంపిక జరపాలని పేర్కొన్నారు. గొర్రెల పంపిణీ అమలులో రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల జాబితాను ఎంపిక చేయకపోతే రానున్న కాలంలో గొల్ల కురుమలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేతులు దారుల జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్, జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు సాగర్ల మల్లేష్, వృత్తి సంఘాల జిల్లా నాయకులు కొండా వెంకన్న, జీఎంపీఎస్ మునుగోడు నియోజకవర్గ నాయకులు సాగర్ల లింగస్వామి, బొల్లు రవీంద్ర కుమార్, తిరుగుడు సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గౌతంరెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి అన్నారు. ప్రకాష్ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఆశా వర్కర్ల యూనియన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చే నెలవారీ పారితోషికం కాకుండ ఫిక్స్ వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హెల్త్ సెంటర్‌కు సంబంధించిన పనులే కాకుండా ఇతర పనులు కూడా చెప్పి పని భారం పెంచుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వీరికి కనీస వేతనం 21వేలు ఇచ్చి ఇన్సూరెన్ కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు జ్యోతి కార్యదర్శి స్వర్ణ ఉపాధ్యక్షులు గోపిక, మంగతాయారు, సరిత, రాజేశ్వరి పాల్గొన్నారు.

వ్యాధులపై అవగాహన కల్పించాలి

- మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జాతీయ కీటక జనిత వ్యాధులు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి కొండలరావు, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ రమణాచారిలతో కలిసి మాట్లాడారు. జూన్, జూలై నెలలు డెంగ్యూ, మలేరియా వ్యాధుల వ్యతిరేక మాసాలని పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. నీటి నిల్వలపై జాగ్రత్తలు పాటించి దోమ కారక వ్యాధుల నుండి కాపాడుకోవాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కొండలరావు, మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి మాట్లాడుతూ గ్రామాలలో శానిటేషన్ చేపిస్తున్నామని, జిల్లా ట్రాన్స్పోర్ట్ సమావేశం త్వరలో నిర్వహిస్తామని తెలిపారు. మున్సిపల్, మెప్మా సిబ్బందితో ఇంటింటి ప్రచారం చేపడతామని ప్రతి ఆదివారం పది నిమిషాల పాటు వ్యాధుల నివారణపై ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో ప్రజల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముందు వ్యాధుల నివారణపై వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపల్‌శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, మెప్మా, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మునుగోడులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

- పాదయాత్ర విజయవంతం చేయాలి
- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నాంపల్లి



రాబోయే సాధారణ ఎన్నికలలో మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాల తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని, కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే అభివృద్ధి చెందిందని విమర్శించారు. రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలను వక్రీకరించి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని, రైతులకు ఉచిత కరెంటు ఇవ్వకూడదని ఎక్కడ అనలేదని తెలిపారు. మునుగోడు నియోజకవర్గ ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి, బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించడానికి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు ఏం చేస్తుందో చెప్పడానికి ఈ నెల 16వ తేదీ నుండి నాంపల్లి మండలం గానుగుపల్లి గ్రామం నుండి పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ము బిక్షం, నాంపల్లి ఉపసర్పంచ్, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఎస్‌కే. అస్రాబీ చాంద్ పాషా, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు నిమ్మల వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ గఫార్, చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్, చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, నియోజకవర్గ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు భార్గవ్, మాజీ సర్పంచ్‌లు హనుమంతచారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సైదానాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ

మండలంలోని గోగువారిగూడెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదా నాయక్ డిమాండ్ చేశారు. గురువారం ఎంఈఓ బాలాజీ నాయక్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులు 60 మంది పైన చదువుతున్నారని, వారికి మధ్యాహ్న భోజనం అందించకపోవడం చాలా బాధాకరమన్నారు. మధ్యాహ్న భోజనం లేకపోవడం వలన చాలామంది పేద విద్యార్థులు విద్యకు దూరమైతున్నారని తెలిపారు. జిల్లా అధికారులు పర్యవేక్షించి పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి జగన్‌నాయక్, ఎస్ఎఫ్ఐ నాయకులు కోటేశ్ సమీర్, ఆజాద్, మని, కార్తిక్, సైదులు, శ్రీకాంత్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

పది నెలల ఏరియస్ వెంటనే ఇవ్వాలి

నవతెలంగాణ-చండూర్

చండూర్ మున్సిపల్ కార్మికులకు గత ఆరు నెలల క్రితం పది నెలల ఏరియస్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ మొగుదాల వెంకటేష్ మాట్లాడుతూ ఆరు నెలల క్రితం ఏరియస్ ఇవ్వాలని సమ్మె చేపట్టామని, సంబంధిత అధికారులు వచ్చి వారం రోజుల్లో ఇస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. కానీ ఇప్పటివరకు, ఆరు నెలలు గడుస్తున్న అధికారుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. మళ్లీ, సమ్మె నోటీసులు మున్సిపల్ చైర్మెన్‌కు, కమిషనర్‌కు అందజేసినట్టు తెలిపారు. 15 రోజులు సమయం అయినా కూడా స్పందన లేదన్నారు. అధికారులు ఏరియస్ చెల్లించేంతవరకు సమ్మెను విరమించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు అనపర్తి చిన్న వెంకన్న, కత్తుల సైదులు, నాగరాజు, లింగస్వామి, కలమ్మ, రవమ్మ, అలివేలు, జంగమ్మ, రేణుక, రజిత తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలి

- సమ్మెకు మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి మద్దతు

నవతెలంగాణ-దామరచర్ల



గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెకు గురువారం రంగారెడ్డి సంపూర్ణ మద్దతు మద్దతు తెలిపి మాట్లాడారు. గత ఎనిమిది రోజులు గా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో మురుగు కాలువలు, చెత్త చెదారం అంతా గుట్టలు గుట్టలుగా పెరుకపోనట్లు చెప్పారు. వర్షాకాలం కావడంతో ఆ చెత్త చెదారం తడిసిపోయి దాని నుండి వెలువడే దుర్వాసనకు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దీనితో ప్రజలు అనారోగ్యానికి గురి అయ్యే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వము గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను తెలుసుకొని తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రికి గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలపై లేఖ రాయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు రవినాయక్, మండల కార్యదర్శి వినోద్ నాయక్, సీనియర్ నాయకులు పాపా నాయక్, దయానంద్, సుభాని, గ్రామపంచాయతీ సిబ్బంది, మండల నాయకులు శ్రీరాములు, సైదులు, నాగయ్య పాల్గొన్నారు.



నిడమనూరు : తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని ఆలోపు పిఆర్సి జీవో 60 ప్రకారం 19 వేల కనీస వేతనాలు అమలు చేయాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ చైర్మన్ సిహెచ్. లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె గురువారంతో 8వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నిడమనూర్ మండల కేంద్రంలో సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించిన సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, గ్రామపంచాయతీ కార్మికులు బొమ్మ కోటేశ్వరరావు, కొన్నపూరి సత్యనారాయణ, రెమడాల రాములు, అర్వ పుల్లయ్య, ఊర విజయ్, భాష పాక సైదులు, సైదమ్మ, వెంకటమ్మ ,నాగరాజు, చిత్రం శీను, నరసింహ, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాల పెంపు పర్మనెంట్ చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కూన్‌రెడ్డి నాగిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్రవ్యాప్త నిరోధక సమ్మెలో భాగంగా జీపీ కార్మికులు చేస్తున్న సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షులు గున్‌రెడ్డి మంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఊరే ప్రభాకర్, కృష్ణ, శ్రీను, వెంకటయ్య, యాదమ్మ సైదమ్మ, శంకర్, పాపమ్మ, అలివేలు, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) చేపట్టిన రాష్ట్ర వ్యాప్త సమ్మె గురువారం నాటికి ఎనిమిదవ రోజుకి చేరింది. ఈ సందర్భంగా నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ముందు నడుస్తున్న నిరవధిక సమ్మె 8వ రోజు పంచాయతీ కార్మికులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సమ్మెకు కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజాచారి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య, జిల్లా అధ్యక్షుడు వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము బిక్షం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు గిరి.రమ, మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, కార్యవర్గ సభ్యులు ఊరుపక్క వెంకటయ్య, రాజు, స్వామి సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల నాయకులు నాంపల్లి నరేష్, గాదెపాక మరియమ్మ, వెంకటయ్య, శివ హరికృష్ణ, యాదగిరి, ఎల్లయ్య బిక్షమయ్య, శంకరయ్య, లక్ష్మయ్య, రవితేజ, కాశమ్మ ఈరమ్మ సులోచన తదితరులు పాల్గొన్నారు.





నల్లగొండకలెక్టరేట్ : గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించి కనీస వేతనం 26 వేలు నిర్ణయించి అమలు చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జేఏసీ ఆధ్వర్యంలో నల్లగొండ ఎంపీడీవో కార్యాలయం ముందు 8వ రోజు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు కాశీమల్ల రాములు, యూనియన్ జిల్లా ప్రచార కార్యదర్శి ఇరిగి ఎల్లేష్, యూనియన్ మండల ఉపాధ్యక్షులు పొట్టపంగి సైదులు, పోలే నాగమణి, వడ్డేపల్లి యాదయ్య, దున్న అనిల్ కుమార్, బోగరి సైదులు, చింత నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం నాటికి ఎనిమిదో రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి యాతాకుల అంజయ్య వేరువేరుగా మద్దతు ప్రకటించారు. ఎమ్మెల్యే చిరుమర్తి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని హామీ ఇచ్చారు. ఆయన వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

కేతెపల్లి : ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు గురువారం బిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. కేతేపల్లి మండలంలో 8వ రోజు గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె కొనసాగింది. గ్రామపంచాయతీ కార్మికులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు కార్మికుల మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏడాకుల కోటయ్య, జీ.ఆశీర్వాదం, ఏం.సైదులు దేవయ్య బాలశౌరి కిట్టయ్య కేశవులు జ్యోతి శోభ రమణ జ్యోతి ప్రసన్న ఆరోగ్యమ్మ పూలమ్మ రాములమ్మ పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : చిట్యాల మండలంలో నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె గురువారం కొనసాగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మహేష్, బాలమ్మ మల్లమ్మ, సువర్ణ, గణేష్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మర్రిగూడ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె గురువారం ఎనిమిదవ రోజుకు చేరుకున్నది. సమ్మెలో భాగంగా కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సమ్మెకు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఊరు పక్క లింగయ్య, పోలే రాములు, మంజుల, ముత్తయ్య, ముత్తమ్మ, మైలారం నరసింహ, ఊరు పక్క నరసింహ, శివాజీ, సునీత, పాల్గొన్నారు.

చేనేత కార్మికులను ఆదుకోవాలి

- చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మురళీధర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



చేనేత కార్మికుల వద్ద నిల్వ ఉన్న కోట్లాది రూపాయల విలువ గలిగిన వస్త్రాలను ప్రభుత్వం టెస్కో ద్వారా కొనుగోలు చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంజి మురళీధర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గురువారం తెలంగాణ చేనేత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ పెట్టుబడి లేక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా చేనేత కార్మికులు తమ నేసిన వస్త్రాలను సరైన మార్కెట్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకుపోయిన నిలువలు కొనుగోలు చేసి చేనేత కార్మికులకు పని కల్పించకపోతే ఆకలి చావులు ఆత్మహత్యలు పెరిగిపోయే ప్రమాదం ఉందని అన్నారు. సమస్యలు పరిష్కరించినట్లయితే ప్రభుత్వంపై చేనేత కార్మికులందరితో కలిసి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి బడ్జెట్లో నిధులు కేటాయించి బలోపేతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి శ్రీరంగం, రాపోలు వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి రావిరాల మారయ్య గోషిక నరసింహ, వనం గణేష్, రావిరాల వెంకటేశం, ఏలే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

18,19 న వ్యకాస కేంద్ర కమిటీ సమావేశాలు

- కేంద్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య

నవతెలంగాణ-చండూర్



ఈనెల 18, 19 తేదిలలో నాగార్జునసాగర్‌లో నిర్వహించే అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం కేంద్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని, వ్యవసాయ కార్మిక సంఘం కేంద్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య కోరారు. గురువారం చండూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ రంగంలోకి యంత్రాలు ప్రవేశించడంతో వ్యవసాయ కార్మికులకు పని దినాలు తగ్గిపోయాయని, ఫలితంగా ఉపాధిని కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న దవాలకోరు విధానాల వల్ల రోజురోజుకు పెరుగుతున్న ధరలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేరన్నారు. జూలై 18న ఉపాధి హామీ చట్ట రక్షణ- ఉపాధి కూలీల పాత్ర అనే అంశంపై జాతీయ సెమినార్ జరుగుతుందని,పెద్ద ఎత్తున వ్యవసాయ కార్మికుల పేదలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, మండల కార్యదర్శి బొమ్మరగోని కిరణ్, ఫిషర్ అడ్వకేట్, కంచర్ల నిశాంత్ అడ్వకేట్,నాయకులు వెంకన్న శ్రీనివాస్ రమేష్ నాగరాజు రాములు తదితరులు పాల్గొన్నారు.

మహిళలను ఉద్యమాల్లో ముందు ఉంచుతాం

- ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



సమాజంలో అసమానతలకు, వివక్షతకు, హింసకు, దాడులు, దౌర్జన్యాలకు, వ్యతిరేకంగా మహిళలను చైతన్యవంతం చేస్తూ ప్రజా ఉద్యమాలలో ముందు ఉంచుతామని ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి పిలుపునిచ్చారు. గురువారం నల్లగొండ పట్టణం బీటీఎస్ ప్రాంతంలో సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలను రెండవ పౌరురాలుగా చూస్తున్నారని, ప్రతిరోజు ఏదో ఒక మూల మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, హత్యాచారాలు జరుగుతున్నాయని దీనికి ప్రభుత్వాలే బాధ్యత వహించాలన్నారు. ఉపాధి, ఇండ్లు, ఇండ్ల స్థలాలు పై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సభ్యత్వం నమోదులో భాగంగా ఇంటింటికి వెళ్లడం వల్ల మహిళాలు తమ సమస్యలను వెల్లడించినట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన వాళ్ళందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ క్షేత్ర స్థాయిలోకి వెళ్లి ఉద్యమాలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ సహాయ కార్యదర్శి సాబేర బేగం, మాధవి, జ్యోతి, ఇందిరా, కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి కేసీఆర్ కృషి



మిర్యాలగూడ : విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి కేసీఆర్ కృషి చేస్తున్నారని శాసనమండలి సభ్యులు మసూదనాచారి, స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, శాసనమండలి సభ్యులు ఎంసీ. కోటిరెడ్డి అన్నారు. పట్టణంలోని స్థానిక చింతపల్లి బైపాస్ నందు పంచాయత్ రాజ్‌శాఖ సీడీపీ గ్రాంట్ ద్వారా 10 లక్షల రూపాయల వ్యయంతో నూతన కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో వారు మాట్లాడారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చిన మధుసూదనాచారికి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, తనయులు, యువనేత నల్లమోతు సిద్ధార్థ శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగార్జునచారి ఆధ్వర్యంలో పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ కుర్ర విష్ణు, స్థానిక కౌన్సిలర్ సాదినేని స్రవంతి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు పత్తిపాటి నవాబ్, బల్లెం అయోధ్య రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ.షోయబ్, విశ్వ బ్రాహ్మణ సంఘ నాయకులు గడగొజు చంద్రశేఖర్, వెంకటచారి, గోవర్ధనాచారి, సైదాచారి, దుర్గాప్రసాద్, నాగేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పన త్వరగా పూర్తి చేయాలి

- నేటికీ 294 ఇండ్ల పంపిణీ పూర్తి
- 2,593 నిర్మాణాలు పూర్తి
- జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నిర్మాణం పూర్తి అయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు మౌలిక సదుపాయాల కల్పన త్వరితగతన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ తన చాంబర్లో హౌసింగ్ పీడీ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 8,155 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు కాగా, 294 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేశామన్నారు. 2,593 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు పూర్తయి పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఆయా ఇల్లు నిర్మాణాలు పూర్తయి మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా డ్రైనేజీ, రోడ్లు, నీటి సదుపాయం, ఎలక్ట్రిసిటీ సౌకర్యాలు వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంకా కొన్ని మండలాలలో గ్రౌండింగ్ పూర్తి అయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో వివిధ దశలలో ఉన్న వాటి పూర్తి వివరాలను అధికారులను, ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. పంపిణీకి సిద్ధంగా ఉన్న ఇండ్ల వివరాలను స్థానిక శాసనసభ్యులకు తగు సమాచార నిమిత్తం తెలియజేయాలన్నారు. మండల స్థాయిలో ఏదైనా సమస్యలు ఉంటే ఆర్డీవోలు, తాసిల్దార్లతో చర్చించాలన్నారు. అప్పటికి సమస్యలు పరిష్కారం కానట్లయితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ రాజకుమార్, ఆర్ అండ్ బీ ఎస్ఈ నరసింహ, పీఆర్ఎస్ఈ జేజీవీకే ప్రకాష్, నల్లగొండ పంచాయతీ రాజ్ ఈఈ కె.తిరుపతయ్య, మిర్యాలగూడ ఈఈ మాధవి, ఆర్అండ్ బి ఈఈ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వీపర్లను పర్మినెంట్ చేయాలి

- ప్రభుత్వ పాఠశాలల ఖాళీ స్వీపర్ పోస్టులు భర్తీ చేయాలి
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పరిషత్, మండల పరిషత్ స్కూల్‌లలో గత 50 సంవత్సరాలుగా పనిచేస్తున్న స్కూల్ స్వీపర్లను పర్మినెంట్ చేయకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి సరికాదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య అన్నారు. గురువారం నల్లగొండ జిల్లా పరిషత్ ముందు తెలంగాణ రాష్ట్ర జిల్లా మండల పరిషత్ స్కూల్ స్వీపర్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి మద్దతు తెలిపి మాట్లాడారు. అతి తక్కువ 1,623 రూపాయలు, 4వేల రూపాయల వేతనాలు చెల్లిస్తూ వెట్టి చాకిరి చేయించుకుంటుందని ఆరోపించారు. ఖాళీగా ఉన్న స్వీపర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. స్వీపర్లను పర్మినెంట్ చేసి ఖాళీ పోస్టులు భర్తీ చేసే వరకు ఇతర సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటాలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ నిరాహార దీక్షలో తెలంగాణ రాష్ట్ర మండల పరిషత్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పనస నరసింహగౌడ్, ఉపాధ్యక్షులు ఎండీ.సత్తార్, పీ.ఎల్లయ్య ప్రధాన కార్యదర్శి ఎండీ. అనీఫ్, కే.యాదగిరి, మహిళా అధ్యక్షురాలు పూలమ్మ, ఎం.నాగయ్య, లింగయ్య, ఎం. దేవి, కోటయ్య, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ పబ్లిక్ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి

- డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకుల డిమాండ్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



వామపక్ష విద్యార్థి సంఘాల విద్యాసంస్థల బంద్ సందర్భంగా ఖమ్మం జిల్లాలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం స్కూల్లో బంద్ చేయకుండా విద్యార్థి సంఘాల నాయకులపై దాడికి దిగడం హేయమైన చర్య అని, ఆ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్ల మహేష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగల వెంకటేష్ అన్నారు. బంద్ చేయడానికి వెళ్ళిన వారిపై అక్కడ ఉన్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంతో పాటు ఇతర ప్రవేట్ వ్యక్తులతో దాడి చేయించిన వారిపై, చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగడ్డ మాట్లాడుతుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా విద్యార్థి నాయకుల పై అక్రమ కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తే కేసీఆర్ ప్రభుత్వ తాటాకు చప్పులకు వామపక్ష విద్యార్థి సంఘాలు అదరవు, బెదరవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, ప్రసాద్, భాస్కర్, ఏఐఎస్ఎఫ్ నాయకులు వినోద్, డివైఎఫ్ఐ నాయకులు బండ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
శుక్రవారం 14 జులై 2023



ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మేళ్ళచెర్వు

మేళ్ళచెర్వు మండలం రామాపురం గ్రామంలో గురువారం సిమెంట్ క్లస్టర్ పరిశ్రమ కార్మిక సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 14న కలెక్టర్ కార్యాలయం ముందు సిమెంట్ పరిశ్రమ కార్మికుల సమస్యలపై నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీని ఉద్దేశించి సిమెంట్ క్లస్టర్ పరిశ్రమ కార్మిక సంగం కన్వీనర్ వట్టెపు సైదులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శులు, పాలిసెట్టి నాగేశ్వరరావు, కొండమడుగుల కాంతారావు, ఎల్ఎస్.రావు, తీగల శ్రీను, ఆర్.వీరబాబు, ఎస్కే.ఆజముద్దీన్, మల్లయ్య, లక్ష్మయ్య, సురేష్, సాయిబా తదితరులు పాల్గొన్నారు.

ఓపిఎస్ సాధన సంకల్ప రథయాత్రను విజయవంతం చేయండి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఓపిఎస్ సాధన సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలని టీఎస్ సీపీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు, మండలం డివిజన్ అధ్యక్షులు పిడమర్తి అంకులయ్య ఉద్యోగ ఉపాధ్యాయులను కోరారు. గురువారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో మండలంలో బడి బడికి తిరిగి జడ్పీహెచ్ఎస్, పిఎస్ గణపవరం, యుపిఎస్ బీక్య తండా జడ్పీహెచ్ఎస్, పిఎస్ ఎర్రవరంలో సంకల్ప రథయాత్ర పోస్టర్లు, కరపత్రాలను అందించి, ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో 1,72,000 మంది సిపిఎస్ కుటుంబ సభ్యులకు మేలు జరిగే విధంగా రానున్న సాధారణ ఎన్నికలకు ముందే సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు రాజు, భాస్కర్ రావు, రవి, వీరాచారి, ముత్తవరపు భాస్కరరావు, సిపిఎస్ ఉపాధ్యాయులు శ్రావణి, విజయ కుమారి, సరిత, శ్రీనివాసరావు గోపిరెడ్డి ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్ అన్నారు. గురువారం గరిడేపల్లి కొనసాగుతున్న జీపీకార్మికుల సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2014లో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులని పర్మినెంట్ చేస్తారని చెప్పి కాంట్రాక్ట్ వ్యవస్థని రద్దు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి తొమ్మిదిన్నర సంవత్సరాలైనా ఏ ఒక్క కార్మికుడికి చేయలేదని సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం వేతనం 26,000 ఇవ్వాలని ప్రమాద బీమా 10 లక్షల ఇవ్వాలని 51 జీవోను రద్దు చేయాలని సంవత్సరానికి రెండు జతలు బట్టలు ఇవ్వాలని ఏదైనా కారణంతో కార్మికుడు చనిపోతే కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోరాటం పోరాటాలు కార్మికులకు కొత్త కాదని గతంలో 48 రోజులు పోరాటం చేసి కొన్ని సమస్యలు సాధించుకున్నామని ఈ సమస్యలను అధికారులు మాట్లాడి కార్మిక సంఘం నాయకులతో చర్చించి పరిష్కరించకపోతే రాబోవు రోజుల్లో గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే.యాకూబ్, కళాకారులు బాధ నరసయ్య, జేఏసీ నాయకులు గోపగారి సత్యం, రమేష్ , కొండ సైదులు, జానయ్య, ఇసాక్, మౌలానా, గోవి, లింగమ్మ, కనకమ్మ, నాగమణి, నాగేంద్ర ఆర్.వెంకన్న, నర్సిరెడ్డి, గోపయ్య, ముత్తయ్య, సైదులు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు: రాష్ట్రవ్యాప్తంగా జీపీ కార్మికుల సమస్యలు న్యాయబద్ధంగా ఉన్నందున ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సోంపంగు రాధాకృష్ణ



నెమ్మది వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద గత ఎనిమిది రోజులుగా చేస్తున్న దీక్షను పరామర్శించి వారికి సంఘీభావం ప్రకటించి వారు మాట్లాడారు. బహుజన సమాజ పార్టీ కోదాడ నియోజకవర్గ నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లుట్ల శ్రీను, వికలాంగుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్ద రాజేష్, కార్మికులను పరామర్శించి వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు, రాంబాబు, మండల కార్యదర్శి నాగాటి చిన రాములు, జీపీ కార్మికుల మండల అధ్యక్షులు కట్టెకోల శ్రీను, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

పెన్ పహాడ్ : మండల కేంద్రంలో పంచాయితీ కార్మికుల రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం 8వ రోజు మండల పరిషత్ కార్యాలయం ముందు వంటవార్పు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాంబాబు, జిల్లా కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయితీ కార్మికుల జిల్లా అధ్యక్షుడు ధనియకుల శ్రీనివాస్, సిఐటియు మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, మండల అధ్యక్షులు రణపంగ వెంకన్న, కార్యదర్శి నకిరెకంటి నర్సయ్య, పంచాయితీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న సమ్మె గురువారంకు 8వ రోజుకు చేరింది.ఈసందర్భంగా డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ విగ్రహానికి సిబ్బంది డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ ఎస్డీ రన్‌మియా, అధ్యక్షులు ఇంటి రవి, ఉపాధ్యక్షులు ధరావత్ మోతిలాల్, ప్రధాన కార్యదర్శి, మంగళ పల్లి మైసయ్య, మేడి దేవదానం, గర్వ రెడ్డి, వెంకటయ్య దావీదు, సంతోషం, కోటే శ్వరి ,సైదా, వీరస్వామి, బాలాజీ నరసింహారెడ్డి, బి. వెంకటేశ్వర్లు, నాగయ్య, నాగలక్ష్మి,పాండు, మీసాల నాగబాబు, అమీద్, అంజి,బురి తదితరులు పాల్గొన్నారు.



చింతలపాలెం : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల 8వ రోజు కొనసాగుతున్నదని ఆ సంఘం మండల అధ్యక్షులు షేక్ దస్తగిరి అన్నారు. ఈ సమ్మెలో భాగంగా కార్మికులందరూ కళ్ళకి నల్ల రిబ్బన్ ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీ చేసిన మంత్రి



నవతెలంగాణ- సూర్యాపేటరూరల్

రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట మండల పరిధిలోని టేకుమట్లలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో 18 మంది లబ్దిదారులకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకల్ జగదీష్ రెడ్డి 31.50 లక్షల విలువగల గొర్రెలను పంపిణీ చేశారు. ప్రభుత్వం 70 శాతం సబ్సిడీతో, 25 శాతం లబ్దిదారని వాటాతో గొర్రెలను లబ్దిదారులకు అందజేస్తుందని తెలిపారు. గొర్రె కాపరులు ఈ పథకాన్ని సద్వినియోగపరచుకొని వారి కుటుంబాల ఆర్థికంగా, బలపడే విధంగా గొర్రెల పెంపకం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి, జెడ్పిటిసి జిడి బిక్షం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు, ఆయా గ్రామ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

- ఉద్యోగులకు భద్రత కల్పించాలి

నవ తెలంగాణ-సూర్యాపేట



తెలంగాణ ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగులకు భద్రత కల్పించాలని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హర్షవర్ధన, ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రజారోగ్య విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ,తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్ అన్నారు. గురువారం స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం లో సీపీఎస్ రద్దు పై జరుగుతున్న పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత పెన్షన్ సాధన సంకల్ప రథ యాత్ర 16 వ తేదీన రాష్ట్రంలో ప్రారంభం అవుతుందని చెప్పారు. జిల్లాకు బస్సుయాత్ర ఈ నెల 18న వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ప్రసాద్ , తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ వన్ జిల్లా అధ్యక్షులు బూతరాజు సైదులు , రాష్ట్ర నాయకులు భాస్కర్ రాజు, కొండ్లే శ్రీను , తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మనోజ్, , కృష్ణమూర్తి , సాంబశివరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

- కలెక్టర్ ఎస్. వెంకట్రావు

నవతెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్



జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పోలీస్, సంబంధిత అధికారులు ప్రత్యేక కృషి చేయాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటోరింగ్ కమిటీ సమావేశం లో జిల్లా యస్.పి. రాజేంద్రప్రసాద్, అదనపు కలెక్టర్లు పాటిల్ హేమంత కేశవ్, ఎస్. మోహన్ రావు తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం జరిగేలా ప్రతి మూడు నెలలోకసారి సమావేశం ఏర్పాటు చేసి బాధితుల సమస్యల పై సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కోర్టుల్లో ఉన్న కేసులు పరిష్కారం అయ్యేలా కమిటీ సభ్యులు కృషి కూడా చేయాలని అన్నారు. జిల్లాలో 109 అట్రాసిటీ కేసుల పరిష్కారంలో భాగంగా ఇప్పటి వరకు 36 మందికి దాదాపు రూ.26 లక్షలు చెల్లించాలని తెలిపారు. సూర్యాపేట కోదాడ సబ్ సబ్ డివిజన్ల పరిధిలో 21 కేసులు వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రాజేంద్ర కుమార్, డీఎస్‌డీఓ దయానంద రాణి, ఈడీఎస్‌సీ కార్పొరేషన్ శిరీష, డీటీడీఓ శంకర్, డీఎస్పీలు నాగభూషణం, రవి, కమిటీ సభ్యులు సిహెచ్.చిన్న రాములు, జి.సైదులు,యస్. ప్రకాష్ బాబు, జి.అచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డికి వ్యవసాయంపై అవగాహన లేదు

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

వ్యవసాయంపై ఉచిత విద్యుత్తుపై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా పట్టణంలోని ఇందిరా సెంటర్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడారు. రైతులపై వ్యవసాయంపై ఉచిత విద్యుత్ పై రేవంత్ రెడ్డికి కనీస అవగాహన లేదన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలు మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, జెడ్పీటీసీ కొప్పెర సైదిరెడ్డి, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ , మఠంపల్లి ఎంపీపీ మూడవత్ పార్వతి కొండా నాయక్, కె ఎల్ఎన్ రెడ్డి, కడియం వెంకరెడ్డి ,నేరేడుచర్ల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చల్లా శ్రీలత రెడ్డి, హుజూర్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మెన్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల కోసం 24 గంటల ఉచిత కరెంట్ అందజేస్తుంటే రైతులకు ఉచిత కరెంటు అవసరం లేదని చెప్పిన రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ బహిష్కరించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్ రెడ్డి అన్నారు . గురువారం భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో తిరుమలగిరి పాత బస్ స్టాప్ నుండి సబ్ స్టేషన్ వరకు ర్యాలీ తీసి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న రేవంత్ రెడ్డి ఉచిత కరెంటు పేదలకు అవసరం లేదు మూడు గంటలు చాలు అని మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. రైతులకు ఆయన బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పత్తేపురం సరిత, బత్తుల శ్రీనివాస్, గిలకత్తుల ప్రేమలత, కుదురుపాక శ్రీలత రాములు, నాయకులు నరోత్తం రెడ్డి, సందీప్ నేత, కందుకూరి ప్రవీణ్, కందుకూరి బాబు, నాని శ్రీనివాస్, గిలకత్తుల రాము గౌడ్, శాగంటి రాములు, కుదురుపాక రాములు, ఎండి షకీల్, మూల వెంకటరెడ్డి, వంగాల దానయ్య, ఎర్ర గణేష్, కిషోర్ రెడ్డి, బోండ్ల జగన్, కందుకూరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్ పై రేవంత్ రెడ్డివి అజ్ఞానపు మాటలని బీఆర్ఎస్ మండల తాటికొండ సీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. రైగురువారం మండల కేంద్రంతోపాటు వెలుగుపల్లి, అన్నారం, రావులపల్లి లో గల విద్యుత్ సబ్ స్టేషన్ల ఎదుట రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పులుసు యాదగిరి గౌడ్, దొంగరి శ్రీను,బీఆర్ఎస్ కే వి నియోజకవర్గ బాధ్యులు గౌడ్ చేర్ల సత్యనారాయణ, మహిళ మండల కమిటీ అధ్యక్షురాలు తునికి లక్ష్మమ్మ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆకారపు సైదులు పాల్గొన్నారు.

అర్వపల్లి : రాష్ట్రంలోని రైతన్నలకు 24 గంటల కరెంట్ అవసరం లేదని కేవలం 3 గంటల కరెంటును మాత్రమే ఇస్తే సరిపోతుందని రాష్ట్ర రైతన్నలను అవమానం పరిచే విధంగా మాట్లాడిన కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడినందుకు నిరసనగా అర్వపల్లి కేంద్రంలో లి



జడ్పీటీసి దావుల వీరప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలోమండల కేంద్రంలోని 33/11కేవీ సబ్ స్టేషన్ వద్ద రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మకు శవయాత్ర నిర్వహించి,దహనం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మెన్ చిల్లంచర్ల విద్యా సాగర్,మండల నాయకులు పంది యుగెందర్,కాప వెంకటేశ్వర్ రావు,పొట్టేపాక సైదులు, సర్పంచ్ లు బైర బోయిన సునీత రామలింగయ్య,పుప్పాల శేకర్, ఎంపీటీసీ కనుకు పద్మ శ్రీనివాస్,ఉప సర్పంచ్ ప్రభాకర్ గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పుల భరత్ రెడ్డి,కడారి నరేష్, ఓర్సు వెంకన్నా ,గోసుల విజయ్,తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి సవాల్‌కు ఎమ్మెల్యే మల్లయ్యసై

నవతెలంగాణ-మునగాల

రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం 10 గంటలు కూడా విద్యుత్ ఇవ్వడం లేదని నిరూపిస్తా నీవు రాజీనామా చేస్తావా అని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కేటీఆర్‌కు విసిరిన సవాల్‌కు కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్'సై' అన్నారు. మంత్రి కేటీఆర్‌కు ఎంపీ విసిరిన సవాల్‌కు గురువారం మల్లయ్య యాదవ్ రాజీనామా పత్రంతో మునగాల సబ్ స్టే షన్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్‌తో కలిసి రైతులతో మాట్లాడారు. దమ్ముంటే సబ్ స్టేషన్ వద్దకు రావాలని ఎంపీ కోమటిరెడ్డి సవాల్ కి సవాల్ విసి రారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి రైతుల నుంచి వస్తున్న ఆదరణను చూసి తట్టు కోలేక కాంగ్రెస్ నాయకులు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. అభివృద్ధి చెందిన దేశాలకు దీ టుగా తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత కాంగ్రెస్‌కు లేదని సూచించారు. అంతకు ముం దు రేవంత్ రెడ్డి దష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మునగాల, ఆకుపాముల, తాడువాయి, సింగిల్ విండో చైర్మెన్లు కందిబండ సత్యనారాయణ



వల్లపురెడ్డి రామిరెడ్డి, తొగరు సీతారాములు, నాయకులు నల్లపాటి శ్రీనివాస్, తొగరు రమేష్, ఎల్‌పీ. రామయ్య, కృష్ణ యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యల గురించి పార్లమెంట్లో ప్రస్తావించేలా చూస్తా



- మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల గురించి ఎంపీ ఉత్తంకుమార్‌రెడ్డికి తెలియపరచి వచ్చే పార్లమెంట్ సమావేశాలలో ప్రస్తావించేలా చూస్తానని మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా కి సంఘీభావం తెలియజేస్తూ ఆమె మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకొని వారిని పర్మనెంట్ చేయకుండా ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు న్యాయమని ఆమె అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది అని కచ్చితంగా వారితో చెప్పి తమ సమస్యలు పరిష్కరిస్తానని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి, సిఐటియు రాష్ట్ర నాయకులు రాధాకృష్ణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, కార్మికులు కరీం, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం కోసం పాలక మండలి కృషి

- మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-కోదాడరూరల్



మున్సిపాలిటీ పరిధిలో పచ్చద నంకై పాలకమండలి కృషి చేస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని కొమరబండ వై జంక్షన్ దగ్గర నిర్వహించిన హరిత హరం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పెరుగుతున్న జనాభా, పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో అడవులు తరిగి పోయి వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరిగి వర్షపాతం తగ్గుతున్నదని, ఇలాంటి పరిస్థితుల్లో మార్పు తీసుకురావడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమమే తెలంగాణకు హరిత హరం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్స్ పెండెం వెంకటేశ్వర్లు, గుండపునేని పద్మ నాగేశ్వరరావు, తిపిరిశెట్టి సుశీల రాజు, మామిడి రామారావు, అనంత సైదయ్య, కిరణ్, ఏఈ శేఖర్, మునిసిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



తిరుమలగిరి: లయన్ కుందూరు వెంక రెడ్డి జన్మదిన సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం స్థానికంగా ఉన్న సాయిబాబా గుళ్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి అధ్యక్షులు లయన్ మంద పద్మ రెడ్డి , కార్యదర్శి లయన్ కందుకూరు లక్ష్మయ్య, కోశాధికారి లయన్ గాదరబోయిన సురేష్ యాదవ్, లయన్ జలగం రామచంద్ర గౌడ్ లయన్ అయితే శ్రీనివాస్, లయన్ గుండా భాస్కర్, లయన్ సోమేష్, లయన్ గణేష్, లయన్ సుందర్, సభ్యులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ఆశించడం మానేసి శాసించే స్థాయిలో ఉండాలి

నవతెలంగాణ- తిరుమలగిరి

బీసీ లోని కూలాలు రాష్ట్ర ప్రభుత్వాల దగ్గర రాజకీయ పార్టీల దగ్గర ఆశించడం మానివేసి శాసించే స్థాయిలో ఉండాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు అన్నారు. ఆ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 15న హైదరాబాదు ఎల్బీనగర్‌లోని కేబీఆర్ కన్వెన్షన్ లో జరిగే బీసీ రాజకీయ ప్లీనరీ సభ పోస్టర్లను మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు నెలల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు జనాభా దామాష ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు 60 సీట్లు కేటాయించాలని ,17 పార్లమెంటు స్థానాలో 9 స్థానాలు కేటాయించాలని, 40 ఎమ్మెల్సీ స్థానాల్లో 20, స్థానాలు,7 రాజ్యసభ స్థానాలలో 4 స్థానాలు లతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం సిట్లు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు, కుల సంఘాల నాయకులు, ఏమోజు రవీందర్, గిలకత్తుల రాము గౌడ్,ఏమోజు మధు, కొత్తగట్టు మల్లయ్య ,అనంతుల శ్రీనివాస్ గౌడ్, పత్తేపురం యాదగిరి , పోరెళ్ళ లక్ష్మయ్య, మాడెపు వీరయ్య, కాసాని శ్యామ్ యాదవ్, దేవులపల్లి గణేష్, శీలం ఉపేందర్ గౌడ్, మట్టపల్లి శివ యాదవ్, వడ్డే మధు, రాపోలు నరేష్ , కామిటీకర్ మున్నా, కమిటీకర్ అశోక్, చాంద్ పాషా, కిరణ్ ,రహమాన్, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖలో 21 ఏఎన్ఎం పోస్టుల సర్వీసులకు సూర్యాపేట జిల్లాలో ఎంపానెల్ లిస్టు ఉండి అర్హత కలిగిన ఏజెన్సీలు ఈ నెల 18 న సాయంత్రం 5:00 గం.ల లోపున దరకాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎస్. మాధవ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో మూడు సంవత్సరాలు ఔట్ సోర్సింగ్ సేవలు సప్లయ్ చేసిన అనుభవం, గడిచిన చివరి రెండు సంవత్సరాలలో రూ. 50 లక్షల వార్షిక టర్నోవర్, ప్రస్తుత సంవత్సరంలో 100 మంది ఎంప్లాయీస్ ఆన్ రోల్ అయి ఉన్న ఏజెన్సీకే అర్హత ఉంటుంది అని పేర్కొన్నారు. ఈ.ఎస్.ఐ, ఈ.పి.ఫ్, సర్వీస్ టాక్స్ ప్రాపర్ పేమెంట్ సర్టిఫికేట్స్ కలిగి ఉండాలి అని తెలిపారు.

ఫ్లెక్సీలు తొలగించాలని కమిషనర్‌కు వినతి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి క్రాస్ రోడ్డు వద్ద బీఆర్ఎస్ ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని బీజేపీ నాయకులు కోరారు. సంబంధిత అధికారులు ఉద్దేశపూర్వకంగా ఫ్లెక్సీలు తొలగించడం లేదని ఆరోపించారు. గురువారం మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. వినతి పత్రం ఇచ్చిన అందజేసిన వారిలో జిల్లా అధికార ప్రతినిధి వై. దీన్ దయాల్, కొండ సోమయ్య, మూల వెంకటరెడ్డి, సోమిరెడ్డి తదితరులు ఉన్నారు.

ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ- సూర్యాపేటకలెక్టరేట్

ఖమ్మం లో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని శాంతియుతంగా బంద్ నిర్వహిస్తుంటే విద్యార్థి సంఘాల నాయకులపై దాడికి ఏసిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60ఫీట్ల రోడ్‌లో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పల్లురి సింహాద్రి మాట్లాడుతూ వామపక్ష విద్యార్థి సంఘాల నేతల పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

15న ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు

తుంగతుర్తి: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్లో చేరబోయే విద్యార్థులకు ఈ నెల 15న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్యామలత తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరములో మిగిలిపోయిన సీట్లకు ఎస్సీ, ఎస్టీ,ఓబీసీ, మైనార్టీ అర్హత గల విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లకు హాజరుకావాలని కోరారు. హెచ్ఈసి, సిఈసి, ఒకేషనల్ గ్రూపులలో ఖాళీలు ఉన్నాయని అర్హత గల. విద్యార్థినులు ఉదయం తొమ్మిదిన్నర గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు స్పాట్ అడ్మిషన్ల కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆసక్తిగల విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు మూడు సెట్ల జిరాక్స్ కాపీల తో హాజరు కావాలని కోరారు.

పాఠ్యపుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ తుంగతుర్తి

తుంగతుర్తి మండలంలోని కర్విరాల కొత్తగూడెం ప్రాథమిక పాఠశాలకు ఇంగ్లీష్ మీడియం పాఠ్యపుస్తకాలను హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేష ఆధ్వర్యంలో గురువారం అందజేశారు. ఈ మేరకు స్వగ్రామానికి చెందిన నలమాస భాస్కర్ తన భార్య మహేశ్వరి జన్మదినం సందర్భంగా అందజేసిన 15 వేల రూపాయాల ఆర్థిక సహకారంతో పాఠ్యపుస్తకాలతోపాటు కరెంట్ సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ సభ్యుడు వర్దెల్లి మహేష్ , మేడ్దుల లింగరాజు, వర్దెల్లి భవాని, పాఠశాల ఇంఛార్జి హెచ్.ఎం అస్ర పర్విన్, ఉపాధ్యాయులు ఎం.నాగేశ్వరి, విజయ్ కుమార్, ఎస్ఎంసీ చైర్మెన్ బి.అంజయ్య, అంగన్ వాడీ టీచర్లు శారద, లక్ష్మిబాయి, గ్రామస్థులు సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
శుక్రవారం 14 జులై 2023

కుట్టు మిషన్లు పంపిణీ చేసిన ఎంపీ



నవతెలంగాణ -భువనగిరిరూరల్

మండలంలో బండ సోమవారం గ్రామంలో గురువారం ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందనారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాణం పద్మ కృష్ణ గౌడ్, మాజీ జెడ్పీటీసీ గుండేటి విజయ, మాజీ చైర్మెన్ ఎంఎల్ఎస్ రెడ్డి , ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మన ఊరు -మనబడి పనుల పరిశీలన



నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని కొల్లూరు జెడ్పీహెచ్ఎస్‌లో మన ఊరు -మన బడి పనులను గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూపదవ తరగతి విషయంలో ఇప్పటి నుండి ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మధ్యాహ్నం భోజనం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ ,ఉపాధ్యాయులు పద్మ కుమారి, సంధ్య ,రాములు, విజయ్ కుమార్, సత్యనారాయణ, పీఈటీ లావణ్య ,తదితరులు పాల్గొన్నారు.

11కేవీ వైర్ల తొలగింపు



నవతెలంగాణ- భువనగిరి

పట్టణంలోని గార్లపాటి జగ్గయ్య నగర్ నుండి ఆర్బినగర్ వరకు ఉన్న 11 కేవీ విద్యుత్ వైర్లను గురువారం తొలగించారు. సుమారు 60 ఏండ్ల కింద ఆ వైర్లు వేశారు. ఆ వైర్లకిందట అనేక నిర్మాణాలు జరిగాయి. దీంతో ప్రజలు వైర్లను తొలగించాలని ప్రభుత్వ అధికారులకు స్థానిక ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మొదటి విడతగా ఆర్బి నగర్ నుండి 6వ వార్డులోని నేపాల్ సింగ్ ఇంటి వరకు వైర్లు తొలగింపజేశారు.రెండో విడతగా నేపాల్ సింగ్ ఇంటి నుండి శృతి నగర్ వరకు తొలగించే అవకాశం ఉంది. అందుకు ఎస్టిమేషన్ చేసి నివేదికలు ఉన్న తాధికారులకు సమర్పించనున్నారు. అందుకు సంబంధించిన నిధులు మంజూరైన తర్వాత తొలగించనున్నారు. తమ ఇండ్లపై ఉన్న 11కేవీ వైర్లు తొలగించడంతో 6,7వ వార్డు ప్రజలు ఎమ్మెల్యేకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

కృష్ణమూర్తి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ- భువనగిరి రూరల్



మండలంలోని చీమల కొండూరు కాంగ్రెస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు బీసా కృష్ణమూర్తి తల్లి బీసా ఐలమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. గురువారం కుటుంబాన్ని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లాముల జంగయ్య యాదవ్, నాయకులు కోట పెద్ద స్వామి, చిన్నం శ్రీనివాస్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మంగప్రవీణ్ , నాయకులు ఎడ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతమైన చదువు చదువుకోవాలి

- టీపీసీసీ ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



విద్యార్థులు ఉన్నతమైన చదువు చదువుకోవాలని టీపీసీసీ ప్రధాకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారంలోని మోడల్ స్కూల్‌కు వివిధ గ్రామాల నుండి వచ్చే విద్యార్థులందరికి కృష్ణారెడ్డి సొంత డబ్బులతో ఉచితంగా బస్‌పాస్‌లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు రాచకొండ భార్గవ్ మోడల్ స్కూల్ సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. దీంతో విద్యార్థులకు బస్‌పాస్‌లు అందజేశామని తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి అవసరమున్నా తమ దృష్టికి తీసుకువస్తే సహకారం అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మున్సిపాలిటీ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహగౌడ్, బోయ దేవేందర్, నాయకులు ఊదరి నర్సింహ, భీమనపల్లి సైదులు, బత్తుల శ్రీహరి, ఏనుగు రవీందర్‌రెడ్డి, తగరం నాగరాజు, ఊదరి మహేశ్, రాంబాబు, బోయ నవీన్, ఎర్ర శ్రావణ్, పున్న శివ, ఎర్ర దిలీప్, శ్రీధర్ పాల్గొన్నారు.



సీఎంఆర్‌ను సకాలంలో పూర్తి చేయాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

నవ తెలంగాణ- భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లాలో మిల్లర్ల నుంచి బకాయి ఉన్న సిఎంఆర్ (కస్టమ్ బిల్లింగ్ రైస్) ను సకాలంలో పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు. గురువారంకలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.పెండింగ్లో ఉన్న బియ్యం సేకరణ పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగంతో సమీక్షలు జరుపుతుందని తెలిపారు. దానికి అనుగుణంగానే అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.. 2022 - 23 వానాకాలం యాసంగిలో ఇప్పటికి 90,219 మెట్రిక్ టన్నుల బియ్యం సేకరించగా ఇంకా 37వేల 635 మేట్రెక్ టన్నుల బియ్యం రావాల్సి ఉన్నందన్నారు. బియ్యం సేకరణ సజావుగా జరగాలని , అన్ని మిల్లులు పూర్తి సామర్థ్యంతో మిల్లింగ్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి, ఎఫ్ సి ఐ డివిజనల్ మేనేజర్ వరుణ్ సుడ్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డిపల్లి గోదాము యజమాని శివరాజ్ గౌడ్, జిల్లా రైస్ మిల్లర్లు, అధికారులు పాల్గొన్నారు.

అవినీతి ఆక్రమణలు మీరు చేస్తూ మమ్మల్ని బదనాం చేస్తారా

- దుబ్బాక ఎంపీటీసీ మదూరి జ్యోతి రామచందర్ రావు

నవతెలంగాణ- రామన్నపేట



'అవినీతి, ఆక్రమణలు మీరు చేసి మమ్ములను బదనాం చేయడం, విమర్శించడం ఏమిటని' దుబ్బాక ఎంపీటీసీ మదూరి జ్యోతి రామచందర్ రావు విమర్శించారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దుబ్బాక గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వచ్చి తన స్థాయిని మరిచి ఎంపీటీసీ అయినతనను టార్గెట్ చేసి ఎమ్మెల్యే చిరుమర్తి విమర్శించడం ఇది ఆయనకు ఎంత మాత్రం తగదన్నారు. స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఎన్నికల ముందు అప్పుల పాలై, ఎన్నికల తర్వాత ఇన్ని కోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. దిపే రేషన్ షాప్ ద్వారా పిడిఎఫ్ బియ్యం అమ్మి వచ్చిన కమిషన్ తో జీవనం సాగించాను కానీ రాజకీయ జీవితాన్నిచ్చిన కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ ద్వారా వచ్చిన పదవిని అమ్ముకొని ఆస్తులు, అంతస్తులు కూడబెట్టకోలేదని ఆమె ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ టికెట్టు ద్వారా గెలిచి ఎంపీటీసీ అయ్యాయనని ఎక్కడ పార్టీని అమ్ముకోలేదని ఆమె తెలిపారు. తమగ్రామానికి ఇది కావాలని ఎవరైనా అడిగితేనో, ప్రశ్నిస్తేనో ఎమ్మెల్యే తట్టుకోలేడని కోపంతో ఊగిపోయి అరుస్తారని ఆరోపించారు. ఎవరైనా మా వీధికి ఇది కావాలని అడిగితే తాగి మాట్లాడుతున్నావా నీకు ఎవరు తాపించి పంపించారో నాకు తెలుసు అని వారిని బెదిరిస్తారని ఆమె అన్నారు. నాకు ఓట్లు వేసి గెలిపించిన గ్రామ ప్రజలకు నిజాయితీగా సేవ చేస్తున్నానని దానిని తట్టుకోలేని గ్రామ సర్పంచ్ నీల జయలక్ష్మి దయాకర్, వారి అనుచరులు నాపై విమర్శలు చేస్తున్నారన్నారు. సర్పంచ్ నీల జయలక్ష్మి దయాకర్ గ్రామంలో ఎస్సీలకు సంబంధించిన సర్వేనెంబర్ 397 లోని భూమిని ఆక్రమించుకున్నారని, అవినీతి, ఆక్రమాలకు పాల్పడుతున్నారని అయినా వారికే ఎమ్మెల్యే వత్తాసు పలుకుతూ ఇతరులను విమర్శించడం ఆయన స్థాయికి తగదు అన్నారు. ఇద్దరు, ముగ్గురు విలేకరులకు డబ్బులు ఇచ్చి తప్పుడు వార్తలు వాయించుకుంటున్నారని ఎమ్మెల్యే అనడం సరికాదని, అలా అయితే మిగతా విలేకరులందరినీ నీవు అలాగే మేనేజ్ చేస్తున్నావా అని ఆమె ప్రశ్నించారు. తప్పుడు వ్యక్తుల మాటలు విని తప్పుడు నిర్ణయాలు తీసుకొని ప్రజలకు దూరమై పరాజయం పాలయ్యే పరిస్థితులు వచ్చాయని ఆమె జోష్యం చెప్పారు.

భువనగిరి గుట్ట అభివృద్ధికి మాస్టర్ ప్లాన్



నవతెలంగాణ - భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న భువనగిరి గుట4 అభివృద్ధి చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జిల్లా టూరిజం శాఖ అడుగులు వేస్తుంది అందులో భాగంగా మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నారు . గతంలో గుట్టమీదికి రోప్ వే వేయడానికి స్థల సేకరణ చేశారు నిధుల కొరతతో ఆ పనులు నిలిచిపోయాయి హాస్పటల్ డిసి ఫెసిలిటీస్ పార్కు రోడ్లు లైటింగ్ సిస్టం యోగ మెడిటేషన్ పోర్టు చుట్టూ రోడ్డు కనెక్టివిటీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు రాక్ క్లైమ్బింగ్ పెద్ద ఎత్తున పర్యాటకులు శిక్షణ పొందే వారు వచ్చే విధంగా కృషి చేయనున్నారు. భువనగిరి గుట్ట చుట్టూ రోడ్డు తో పాటు పక్కన ఉన్న కుంటలో అవసరం మేరకు బోటింగ్ ఏర్పాటు చేయనున్నారు. నిధులను బట్టి విడతలవారీగా అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఇప్పటికే ఫోర్ట్ చుట్టూ పర్యాటక పురావస్తువారు సూచనల మేరకు రెవెన్యూ అధికారులు హద్దులు నాటారు.

గుట్ట చుట్టూ రోడ్డు వేస్తే నష్టపోనున్న ప్రజలు

భువనగిరి గుట్ట చుట్టూ రోడ్డు వేయాలని మాస్టర్ ప్లాన్ లో నిర్ణయం తీసుకున్నారు. ఇదే గనక జరిగితే భువనగిరి గుట్ట చుట్టూ ఉన్న ముఖ్యంగా కుమ్మరి వాడ నుండి కొత్త బస్టాండ్ వినాయక చౌరస్తా ఆర్ నగర్, హనుమాన్వాడ వరకు నిర్మాణమైన షాపులు ఇండ్లు కోల్పోయే అవకాశముంది.పేదవారు నిర్వాసితులు అయ్యే అవకాశముంది.

నష్ట పరిహారం చెల్లించాలి

భువనగిరి గుట్ట చుట్టూ అభివృద్ధిలో భాగంగా రోడ్డు ఏర్పాటు కార్యక్రమాలు నిర్వహిస్తే దీంతో నష్టపోతున్న ప్రజలకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం)నాయకులు కొలుపుల వివేకనంద డిమాండ్ చేశారు. అత్యంత నిరుపేదలు ఎన్నో ఏళ్లుగా అక్కడ నివాసం ఉంటున్నారని తెలిపారు. వారికి పునరావాసం కల్పించాలని కోరారు.

టూరిజం డీపీఆర్ తయారు చేసేందుకు సమావేశం

భువనగిరిరూరల్ :భువనగిరికి పూర్వ వైభవంలో భాగంగా గురువారం కలెక్టరేట్‌లో టూరీజంపై కలెక్టర్ పమేలా సత్పతి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఇందులో డీపీఆర్ తయారు చేసేందుకు వచ్చిన సిబ్బంది గంగాధరం టీం లీడర్ ట్రబుల్ ముఖర్జీ, మార్కెటింగ్ ఎక్స్పర్ట్ ఎం సుమతి, పీఎం అండ్ యు పి శివకుమార్, ప్రాజెక్టు కోఆర్డినేటర్ మిస్టర్ శ్రీధర్, యుపి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. అనంతరం భువనగిరి ఖిల్లాకు సంబంధించి మాస్టర్ ప్లాన్ తయారు చేసేందుకు తగిన సలహాలను సూచనలు జిల్లా కలెక్టర్ నుండి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి టి నాగిరెడ్డి, జిల్లా టూరిజం అధికారి అంజనేయులు, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, మౌంటైనర్ అన్విత రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి



- గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక జేఏసీ

జిల్లా చైర్మెన్ దాసరి పాండు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడి, పంచాయతీ సిబ్బంది డిమాండ్స్ వెంటనే అమలు చేయాలని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక చేసి జిల్లా చైర్మెన్ దాసరి పాండు డిమాండ్ చేశారు. గురువారం గ్రామపంచాయతీ కార్మికులు కార్యాలయం ఎదుట కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్మికులకు కనీస వేతనమివ్వాలని , కార్మికులను పర్మినెంట్‌చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారులు పైళ్ల గణపతి రెడ్డి, జిల్లా కన్వీనర్లు పొట్ట యాదమ్మ, గడ్డం ఈశ్వర్, మండల ముఖ్యం, మండల నాయకులు రెడ్డబెవిన ఐలయ్య, బొల్లె పల్లె స్వామి, మహేందర్ , కుమార్ , బుజ్జమ్మ , అనిత పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : ప్రభుత్వానికి కనువిప్పు తెప్పించాలని కోరుతూ జీపీ కార్మికులు గురువారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ కార్మికులు సమ్మె చేపట్టి ఎనిమిది రోజులైనా ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. వెంటనే జేపీ కార్మికుల సమస్యలన్నిటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మండల అధ్యక్షులు ముత్యాల చంద్రకాంత్ మెరుగు యాదయ్య లోడ్ యాదయ్య భద్రగోని వెంకటేశం మాధవి ఎర్ర లక్ష్మయ్య భాస్కర ఈశ్వర్ పొలగోను జంగయ్య ఏర్పుల సైదులు రేవనపల్లి లచ్చయ్య లింగమ్మ కోమా బంగా తదితరులు పాల్గొన్నారు

ఆలేరురూరల్ : గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలని మల్టీ మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి వారి న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మటూరి బాలరాజు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంపీడీవో కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేపట్టిన సమ్మెకు గురువారం ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, సీఐటీయూ జిల్లా నాయకులు మొరిగాడి రమేష్, రైతు సంఘం మండల కార్యదర్శి సుధగాని సత్యరాజయ్య జేఏసీ మండల అధ్యక్షుడు రమేష్ , కార్మికులు పాల్గొన్నారు.

రామన్నపేట:తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా గురువారం మండల కేంద్రంలోని సమ్మె శిబిరాన్ని సందర్శించి, సంఘీభావం తెలుపుతూప్రజానాట్యమండలి కళాకారులు ఆటా-పాటా కార్యక్రమం నిర్వహించారు. సమస్యలు పరిష్కరించేదాకా పాటలు కళారూపాల ద్వారా అండగా ప్రజానాట్యమండలి నిలబడుతుందని కార్మికులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో



వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య పాల్గొని మాట్లాడుతూ హక్కుల సాధన కోసం న్యాయ బద్ధంగా ఉద్యమిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో పారిశుద్యం స్థంబించడంతో ప్రజలు రోగాల బారిన పడితె ప్రభుత్వమే బాధ్యత వహించిల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వినర్ గొరిగె సోములు, జిల్లా కమిటి సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల కార్యదర్శి బోయిని ఆనంద్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, జిల్లా నాయకులు కందుల హనుమంతు, దేశపాక రవి, మండల అధ్యక్ష,కార్యదర్శులు నకిరెకంటి సురేష్, గంటెపాక శ్రీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పట్టణకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె గురువారంతో ఎనిమిదో రోజుకు చేరింది. ఈ సందర్భంగా కార్మికులు ఒంటి కాలిపై నిలబడి నిరసన వ్యక్తంచేశారు. ఈ సమ్మెలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా, ఆదిమూలం నందీశ్వర్, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, గుడ్డేటి పాపయ్య, నర్సింహ, ఎర్ర రాజు, బిక్షపతి, గరిసె శంకర్, నవ్య, శివాని, భాస్కర్, విజయ్, శ్రీశైలం, దశరథ, ధనుంజయ, సాయికుమార్, మంజుల, మారమ్మ పాల్గొన్నారు.

'రైతుల వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీ'



నవతెలంగాణ -భువనగిరి

రైతులకు ఇచ్చే 24 గంటలఉచిత విద్యుత్ రద్దుచేసి 3గంటల ఉచిత విద్యుత్ అందిస్తానని అన్న రేవంత్ రెడ్డి మాటలు కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేకమనడానికి నిదర్శనమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పేర్కొన్నారు గురువారం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్, ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి వ్యవసాయ విద్యుత్తు పై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బాబు జగ్జీవన్ రావ్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో 24 గంటల ఉచిత విద్యుత్ వల్లనే రైతులు పంటలు పుష్కలంగా పండించు కుంటున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ రైతే రాజు అనే నినాదం తో రైతు బంధు, రైతు బీమా , ఉచిత విద్యుత్ పథకాలతో రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ జడల అమరేందర్ గౌడ్ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మున్సిపల్ చైర్మెన్ ఎన బోయిన ఆంజనేయులు, వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య, పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, జెడ్పీటీసీ సుబ్బూర్ బీరు మల్లయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రామన్నపేట:ఉచిత 24 గంటల విద్యుత్ పై టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు ఉదయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, పట్టణ అధ్యక్షులు పోతరాజు సాయి, పిఎసిహెచ్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు గుత్తా నరసింహారెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, రేఖ యాదయ్య, బందెల యాదయ్య, ముత్యాల సుజాత, ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, ఎండి అమీర్, నాయకులు పున్న జగన్మోహన్, బందెల రాములు, అంతటి రమేష్, బద్దుల రమేష్, బత్తుల వెంకన్న, పున్న వెంకటేశం, కన్నెబోయిన ఐలయ్య, బండ దామోదర్ రెడ్డి, కూనూరు ముత్తయ్య, ఎండి ఇనాయత్ బెగ్, రామిని రమేష్, బొడ్డు అల్లయ్య, జాడ సంతోష్, కోళ్ల కిషన్, జంగిలి నరసింహ, ఆవుల శ్రీధర్, జెట్టి శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



అడ్డగుడూర్ : మండలకేంద్రంలోని 33/11కేవీ సబ్‌స్టేషన్ వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు 24 గంటల ఉచింత కరెంట్ అవసరం లేదని కేవలం 3గంటలు ఇస్తే సరిపోతుందని వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్, స్థానిక సర్పంచి త్రివేణి , పీఏసీఎస్‌చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి చొగోని సత్యం గౌడ్, మాజీ ఎంపిటిసి పూలపల్లి. జనార్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సీఎం ఆదేశిస్తే ఎమ్మెల్యేగా పోటీ చేస్తా

- మాజీ ఎమ్మెల్యే మోత్కుపల్లి నర్సింహులు
- నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే సునీత ముందే వ్యాఖ్యలు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గ ప్రజలు నాకు దైవం లాంటివారు నేనెప్పుడూ ప్రజల్లోనే ఉంటాను. ముఖ్యమంత్రి కేసీఆర్ తనను ఆదేశిస్తే తిరిగి మళ్లీ శాసనసభ్యునిగా పోటీ చేస్తా అని ఆలేరు మాజీ శాసనసభ్యులు మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు అన్నారు. ఆలేరు నియోజకవర్గం కేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్ ఆవరణలో వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ సభ్యుల పదవీ ప్రమాణ స్వీకారోత్సవానికి గురువారం ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత, డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్యగౌడ్ సమక్షంలో ఆయన వ్యాఖ్యలు చేశారు. గతంలో నియోజకవర్గంలో జరిగిన పలు సభ వేదికలలో ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి తాను మాత్రం అడ్డు కాదన్నారు. ఇప్పుడు మాత్రం పోటీ చేస్తానన్న సంగతి బహిరంగంగానే వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఈ విషయమంతా యాదాద్రి భువనగిరి జిల్లాలో హాట్ టాఫిక్ గా మారింది. ఇద్దరు కలుసుకున్నా ఇదే చర్చ జరుగుతుంది. యూట్యూబ్, వాట్సాప్ లలో పోటీ చేసే అంశంపై పోస్టులు ఫార్వర్డ్ అవుతున్నాయి. ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానన్న సంగతి ముఖ్యమంత్రి కేసీఆర్ చూసుకుంటారన్నారు.

వంద పడకల ఆసుపత్రి హామీని నిలబెట్టుకోవాలి

- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరులో 100 పడకల ఆసుపత్రిగా చేస్తానన్న ప్రభుత్వ హామీని అమలు చేయాలని, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు డిమాండ్ చేశారు. ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో సిపిఎం ఆధ్వర్యంలో సందర్శించి సమస్యలపై సర్వే నిర్వహించారు. అనంతరం ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని 2018 ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్, బహిరంగ సభలో హామీ ఇచ్చారని ,ఆ హామీ ఇప్పటివరకు నెరవేర్చలేదని తెలిపారు. ఆస్పత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్లు కొరత ఉందని, ఫిరియాట్రిషన్ డాక్టరు రేడియాలజిస్ట్ జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ జనరల్ మెడిసిన్ డాక్టర్లు లేకపోవడం రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వైద్యులు డిప్యూటేషన్ పై వేరే ప్రాంతానికి పోవడం వల్లఇక్కడ వైద్య సేవలు సరిగా అందడంలేదన్నారు. గతంలో శానిటేషన్‌కు సంబంధించి 30 పడకల ఆసుపత్రి కోసం టెండర్ పిలిచినప్పటికీ ప్రస్తుతం ఆ టెండర్‌ను15 పడకల ఆసుపత్రికి తగ్గించి పిలవడం వలంల గతంలో 12 మంది ఉన్న సైనిటేషన్ సిబ్బంది ప్రస్తుతం ఏడుగురు ద్వారా విధులు నిర్వహించాల్సిన పరిస్థితి వస్తుందన్నారు.



ఎమ్మెల్యే స్పందించి ఆసుపత్రిలో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి దూపటీ వెంకటేష్ ,సీఐటీయూ జిల్లా నాయకులు మోరిగాడి రమేష్ ,రైతు సంఘం మండల కార్యదర్శి సూదగాని సత్య రాజయ్య, ఘనగాని మల్లేష్, వ్యవసాయ వడ్డేమాన్ బాలరాజు, కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొమ్మగంటి లక్ష్మీనారాయణ ,మోరిగాడి అజయ్, చెన్న రాజేష్ కల్లుగీత కార్మిక సంఘం మండల కార్యదర్శి మిట్ట శంకరయ్య, ఎండి.మతిన్, ఎండి ఖలీల్, ఘనగాని రాజు ,గాడిపెల్లి ప్రశాంత్ ,మాదాని నవీన్, గొడుగు దాసు, చౌడబోయిన యాదగిరి,నిడిగొండ వాలి ,దండు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



ఉచిత కంటి వైద్య శిబిరం

తుర్కపల్లి :మండలంలోని ములకలపల్లి గ్రామ జెడ్పీహెచ్ఎస్‌లో, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద లయన్స్ క్లబ్ సభ్యుడు, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మీర్‌పేట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆ క్లబ్ జోన్ చైర్మెన్ మల్లికార్జున్ ,.అధ్యక్షుడు సత్యనారాయణ నేత, అడ్వైజర్ అంజిరెడ్డి ,సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప , గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, ప్రధానోపాధ్యాయుడు జైనుల్లావుద్దీన్, ఉపాధ్యాయులు నాగరాణి,తదితరులు పాల్గొన్నారు.



18,19 న యాదగిరిగుట్టలో సీఐటీయూ రాజకీయ శిక్షణా తరగతులు

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ- యాదగిరిగుట్ట రూరల్

ఈ నెల 18,19 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం పెద్దకందుకురు ప్రీమియర్ పరిశ్రమ వద్ద కార్మికులతో కలిసి జిల్లా క్లాసుల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం నుంచి కార్మికులు పోరాడి అనేక చట్టాలను సాదించుకుంటే మోడీ ప్రభుత్వం మాత్రం 29 చట్టాలను రద్దు చేసి కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని విమర్శించారు. ఆ సంగంటిత రంగంలో రోజు రోజుకు కార్మికులు పెరుగుతున్నారని వారి సంక్షేమాన్ని ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వాల విధానాలు - కార్మికులపై ప్రభావం, కార్మిక చట్టాల అమలుకోసం చేయాల్సిన పోరాటాలు మొదలగు అంశాలపైనా ఈ రెండు రోజుల క్లాసుల్లో బోధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రీమియర్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీ ఐ టి యు) ప్రధాన కార్యదర్శి పుప్పాల గణేష్, నాయకులు వెంకటయ్య, వెంకటేష్, లక్ష్మయ్య, జె శంకర్, ఎ.అమరేందర్, సురేష్, కిష్టయ్య, వై కిష్టయ్య, రజినీకాంత్, పోచయ్య , బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ డీఎస్పీగా గిరిబాబు

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ డిఎస్పీగా గిరిబాబు పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇక్కడ పని చేసిన డీఎస్పీ నాగేశ్వరరావు హెడ్ క్వార్టర్‌కు అటాచ్ చేస్తూ బదిలీ చేశారు. ఆయన స్థానంలో నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో డిఎస్పీగా పనిచేస్తున్న గిరిబాబును దేవరకొండకు బదిలీ చేశారు.

పుస్తకాలు, దుస్తువుల పంపిణీ

నవతెలంగాణ-పెద్దవూర

మండల కేంద్రంలోని మిని బాలికల గురుకులంలో విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన పుస్తకాలు, దుస్తులను గురువారం ఎంపిపి చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం మినీ గురుకులంలో తరగతి గదులు, మెనూ పరిశీలించి పిల్లల విద్య, వారి సదుపాయాల కోసం నిరంతరం అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నడ్డి లింగయ్య, ఎంపిటిసి పులిమల కృష్ణారావు, బాణవత్ శ్రీను, రామవత్ నరేష్‌నాయక్, బూరుగు శ్రవణ్, అశోక్, జిల్లా పవన్, మండల నాయకులు, విద్యార్థి సంఘం నాయకులు, గురుకులం ఉపాధ్యాయ బృందం, గురుకులం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

బుసిరెడ్డి ఫౌండేషన్‌ఆధ్వర్యంలో మండలంలోని అల్వాల, శ్రీరాంపల్లి, కీచ్యతండ, గరికనెట్టె తండా, దొక్కలబావి తండా, జువ్వి చెట్టు తండా గ్రామాల్లో 32మంది నిరుపేదకు కుటుంబానికి రూ.5వేలు చొప్పున 1లక్షా 60వేలు రూపాయల ఆర్థిక సాయాన్ని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి వారికి ఇంటికి వెళ్ళి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు ఈ సేవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండలం వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, నెల్లికల్ సర్పంచ్లు వమ్మి జనార్ధన్ రెడ్డి, బిచ్య నాయక్, కేతావత్ జ్యోతి రామకృష్ణ, తిరుమలనాథ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, శంకర్ నాయక్ ,స్వామి నాయక్ వివిఎస్ ప్రసాద్, కోటేష్, రమేష్ చారి, లింగస్వామి, లక్కీ ఫుడ్ కోర్ట్ భాస్కర్ రెడ్డి, నాగార్జునరెడ్డి, తదుతరులు పాల్గొన్నారు.

లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నల్లగొండలోని నవ్య హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన నక్క సురేష్ ప్రమాద బాధితునికి రూ.15 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బ్రహ్మదేవర నరేష్, సంకోజు సతీష్, గుండ్ల సైదులు పాల్గొన్నారు. ఆ కుటుంబం లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ కి ధన్యవాదాలు తెలిపింది.

చర్చలకు ఆహ్వానించి డిమాండ్లు పరిష్కరించండి

● కళ్లకు గంతలు కట్టుకొని నిరసన

నవతెలంగాణ-దేవరకొండ

న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ కార్మికులు ఎనిమిది రోజులుగా నిర్వహిస్తున్న సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు. డిమాండ్ల పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ చేపట్టిన నిరవధిక సమ్మె 8వ రోజు గురువారం ఆర్డీఓ కార్యాలయం ముందు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన చేస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. ఎనిమిది రోజులుగా సమ్మె నిర్వహిస్తుంటే ప్రభుత్వం సమ్మె నివారణ చర్యలు చేపట్టకపోవడం దుర్మార్గమైందన్నారు. జీపీ కార్మికుల సమ్మెలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు బొడ్డుపల్లి అయోధ్య, వీరన్న, బొజ్జ, ఏళ్లేష్, సైదులు, దేవరాజ్, సందీప్, జంగమ్మ, పుష్ప, అంజమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-దేవరకొండ

కరీంనగర్ పట్టణంలో ఈ నెల 22, 23 తేదీల్లో నిర్వహిస్తున్న తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఐసిడిఎస్ లో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్స, హెల్పేర్స్- మినీ టీచర్స్ సమస్యలు ఎదుర్కొంటున్నారు అని అదనపు పనులు వలన సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు'. గురువారం దేవరకొండ లో జరిగిన అంగన్వాడి ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశములో జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, అంగన్వాడి నాయకులు జే .జయ ప్రభావతి, గోపిక, రెడ్డి భాయి, పార్వతమ్మలలిత,రాములమ్మ, వెంకట రమణ,మంగ,పద్మావతి, సరోజ,జయమ్మ,ఎస్తేరు,యాదమ్మ,తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్తు రద్దుకు కాంగ్రెస్ కుట్రలు.. ఎమ్మెల్యే



నవతెలంగాణ-దేవరకొండ

ఉచిత విద్యుత్తు రద్దుకు కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని బస్టాండు వద్ద తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్తుపై తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలపై నియోజకవర్గ కేంద్రంలో జరిగిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, వైస్ చైర్మన్ రహత్ అలీ ,ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, జెడ్పిటిసి కేతవత్తు బాలు నాయక్ ,మారుపాకుల అరుణాసురేష్ గౌడ్ ,పసునూరి యుగంధర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ప ల్లా ప్రవీణ్ రెడ్డి, మాధవరం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



'కాంగ్రెస్ పార్టీ నిజ స్వరూపం బయటపడింది'

● మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీకి రైతుల పట్ల ఉన్న నిజ స్వరూపం బయటపడిందని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నల్లగొండ లోని హైదరాబాద్ రోడ్ లో ఉన్న సబ్ స్టేషన్ల ముందు గురువారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా చేసి అనంతరం పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఉరి తీశారు. రైతుల పట్ల కాంగ్రెస్, బిజెపిల వైఖరి అర్థమైందని వచ్చే ఎన్నికల్లో రైతులు ఆ రెండు పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి, మార్కెట్ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, మాలే శరణ్య రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, జమాల్ ఖాద్రి, జిల్లా శంకర్,కత్తుల సంజీవ,పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కార్యదర్శి సందినేని జనార్దన్ రావు,కౌన్సిలర్లు ఊట్కూరి వెంకటరెడ్డి, ఆలకుంట్ల మోహన్ బాబు,మారగోని గణేష్,జెరిపోతుల భాస్కర్ గౌడ్,గోగుల శ్రీనివాస్, ఇబ్రహీం, ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, వట్టిపల్లి శ్రీనివాస్, యామా దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి:తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు ఉండవని రైతుబంధు కొండమల్లేపల్లి అధ్యక్షులు కేసాని లింగారెడ్డి అన్నారు. గురువారం కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సంహదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామావత్ దసురునాయక్, సర్పంచులు గుండెబోయిన లింగంయాదవ్, ఆర్.భీమ్ సింగ్‌నాయక్, రామావత్ రమేష్‌నాయక్, ఎలిమినేటి సాయి, వసుకుల కాశయ్య, బాలునాయక్, ఉప సర్పంచ్ సురేష్, తులసీరామ్, సైదిరెడ్డి, శంకర్‌నాయక్, అందుగుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్నవారు చలానాలు కట్టుకోవాలి

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

జీవో నెంబర్ 58, 59 ద్వారా ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపట్టిన వారు క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్నవారుచలానాల కట్టుకోవాలని తహసీల్దార్ రేశ్యా నాయక్ గురువారం తెలిపారు. ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపట్టి దరఖాస్తు చేసుకున్న వారు మూడు దశలవారీగా చలానాలు కట్టి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకున్నట్లయితే ప్రభుత్వ స్థలంలో నిర్మించుకున్న వారికి పట్టా చేయబడుతుందన్నారు. దీంతోపాటు వారు ఎవరికైనా విక్రయించుకోవచ్చు అని తెలిపారు.



షూ, నోట్ బుక్స్,ఆట వస్తువులు వితరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని నక్కలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు షూ, సబ్బిడిగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆట వస్తువులు , నోట్ బుక్స్ ను గురువారం బండ అమృతా రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కనుకు అంజయ్య, సర్పంచ్ ఈద మాధవీ నర్సింహ బి ఆర్ ఎస్ మండల ప్రచార కార్యదర్శి బాషపాక రవికుమార్, వార్డు సభ్యులు జోగు రేణుక సైదులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పేదలకు అండగా కేసీఆర్ ఫౌండేషన్

నవతెలంగాణ-పెద్దవూర

పేద బడుగు బలహీన వర్గాలకు అండగా కేసీఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడు సహాయ సహకారం అందిస్తున్నదని ఫౌండేషన్ చైర్మెన్ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం నాగార్జునసాగర్ నియోజకవర్గం, పెద్దవూర మండలంలోని పోతునూరు గ్రామంలో రామాలయ నిర్మాణానికి 25,0000 రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తన ఫౌండేషన్ ద్వారా బ్యాగులు, నోట్ బుక్స్ లు అందిస్తున్నామని తెలిపారు. దాతల సహకారంతో ఏర్పాటు చేస్తున్న దేవాలయం నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహాయం సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తరి లక్ష్మీ వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ పి.వెంకటేశ్వర్‌రావు, జనార్దన్‌రావు, రెడ్డి సుమలత, ముత్యాల యాదగిరి, శ్రీనివాస్‌చారి, కొండలరావు, రెడ్డి నరసింహ, విజయకుమార్, మాధురి శీను, కొమిరయ్య భాస్కరాచారి, రెడ్డి సైదయ్య, రొయ్య శీను తదితరులు పాల్గొన్నారు.



నోటుబుక్కులు, పెన్నులు అందజేత

నవతెలంగాణ-చండూర్

సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయులు గురిజ మహేష్ ఆధ్వర్యంలో చండూరు ప్రాథమిక పాఠశాలలో, ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు ఉచితంగా నోటుబుక్కులు, పెన్నులు, పెన్సిల్లు ఆ స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం ఎడ్ల బిక్షం గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహ, యాదయ్య, ప్రాథమిక పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు షేక్ ఇమామ్, ఉపాధ్యాయులు నాగరాజు, యాదయ్య, ప్రమీల, కోట సరిత పాల్గొన్నారు.

నోట్ బుక్కులు పంపిణీ

నవతెలంగాణ - భువనగిరి

పట్టణంలోని ఇంద్రనగర్‌లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్. షానూర్‌లి నోట్ బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్ర్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నబత్తిని మత్యాస్‌లి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయురాలు శ్రీదేవి పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి 30 వేల ఆర్థిక సహాయం

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని చందుపట్ల బ్యాంకు పరిధిలో చీమల కొండూరు గ్రామానికి చెందిన మహిళా రైతు బీసా అయిలమ్మ (65) అనారోగ్యంతో మృతిచెందగా, ఆ కుటుంబానికి బ్యాంకు తరపున గురువారం బ్యాంక్ చైర్మెన్ ఎలిమినేటి మల్లారెడ్డి రూ.30వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు పల్లెర్ల స్వామి , అంగడి.బాలమ్మ , సంఘ సిబ్బంది సీఈఓ దంతూరి నర్సింహ్మా, గుర్రం నాగరాజు, గాజరాజు సతయ్య , సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

రూ.10వేల ఆర్థిక సహాయం

నవతెలంగాణ -ఆలేరు రూరల్

మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన యువతి స్వప్న ఓజోన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి గురువారం పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

యాశిల్ గౌడ్‌కు సన్మానం

నవతెలంగాణ -భువనగిరి రూరల్

పట్టణంలో జేవైజే ఫౌండేషన్ చైర్మెన్ జడల యాశిల్ గౌడ్ ని విదేశీ పర్యటన ముగించుకుని, స్వదేశం తిరిగి వచ్చిన సందర్భంగా బీఆర్ఎస్ మండల యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ సిలివేరు మధు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ భువనగిరి మండల యువజన విభాగం అధ్యక్షుడు మూలే నాగేంద్రబాబు, (చిన్న) కేసారం గ్రామశాఖ కమ్మగాని నర్సింహా గౌడ్, రామచంద్రపురం గ్రామశాఖ భువనగిరి ఎల్లయ్య గౌడ్, సుర్వి సంపత్ గౌడ్, సర్వే గణేష్ , సిలివేరు సదీప్ అభి పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ- చివ్వేంల

మండలపరిధిలోని వాల్యా తండా ఆవాసం మంగలి తండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ధారవత్ జగన్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. గురువారం ఆయన్ను మాజీ ఎంపీపీ రౌతు నర్సింహ రావు స్వగృహంలో పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ షేక్ దస్తగిరి , మాజీ ఎంపీటీసీ పబ్బు సైదులు,బి ఆర్ ఎస్ మండల పార్టీ ఉపాధ్యాక్షులు రావిచెట్టు సత్యం ,గ్రామ సర్పంచ్ ధారవత్ వీరన్న నాయక్, ఉప సర్పంచ్ నాగు నాయక్ పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాలకు సేవ చేయడమే లక్ష్యం

నవతెలంగాణ -తుంగతుర్తి

పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయడం కోసం మాత్రమే ఆరాధ్య ఫౌండేషన్ స్థాపించబడిందని ఎలాంటి రాజకీయ పార్టీలతో సంబంధం లేదని ఆరోగ్య ఫౌండేషన్ జిల్లా సభ్యులు పోతరాజు సురేష్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజు, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారని, రాజకీయాలకతీతంగా పేద ప్రజలకు సేవ చేయడమే ఆరాధ్య ఫౌండేషన్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అంబటి రాములు, అభిలాష్ ,జయరాజ్ ,వెంకటేష్ నేత, పాలగాని నాగరాజు ,మోర మహేష్ ,వెంకన్న, వీరబోయిన శ్రీను ,చీకటి నాగరాజు ,ఉల్లెందుల వెంకన్న, సతీష్, నవీన్, జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ వైద్యశాల

నవతెలంగాణ-కోదాడరూరల్

పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ నిరంతరం కృషి చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నయీమ్ అన్నారు. ఇటీవల ప్రభుత్వాసుపత్రుని ముఖ్యమంత్రి కేసీఆర్ చే 100 పడకల ఆసుపత్రి గా మంజూరు చేయించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను శాలువా, పూల బోకేతో ఘనంగా సన్మానించారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం గతంలో ఎవరు చేయలేనంతగా ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడంతో పాటు కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేసి వైద్యాన్ని పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ యువజన నాయకులు దొంగరి శ్రీనివాస్, షేక్ అబ్బు, అలీమ్, నిస్సార్ తాజల్లా, పట్టణ బిఆర్ఎస్ ప్రచార కార్యదర్శి ముస్తఫా పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమ్మెకు బీజేపీ మద్దతు

చివ్వేంల : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు గురువారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

సబ్‌స్టేషన్ల వద్ద రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవ తెలంగాణ-మోత్కూరు

వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వ్యాఖ్యల పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం మోత్కూరు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తుందని, రేవంత్ రెడ్డి మూడు గంటలు చాలంటూ రైతుల పట్ల ఉన్న కపట ప్రేమను, కాంగ్రెస్ నైజాన్ని బయటపెట్టారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు గోరుపల్లి సంతోష్ రెడ్డి, రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి, టి.మేఘారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబెడ్డి, జడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్ రెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీ నర్సింహారెడ్డి, వైస్ ఎంపీపీ బుశిపాక లక్ష్మీ, మున్సిపల్ వైస్ చైర్మన్ బి.వెంకటయ్య,



కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, కూరెళ్ల కుమారస్వామి, లెంకల సుజాత, కోఆప్షన్ మెంబర్లు గనగాని నర్సింహ, ఎండి. షాహిన్ సుల్తానామజీద్, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండలంలోని ఉయ్యాలవాడ, కుంచమర్తి అడివేంల పరిధిలోని సబ్ స్టేషన్ వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నే రేణుక లక్ష్మి నర్సయ్య యాదవ,సర్పంచులు పేరామాండ్ల పద్మ వెంకటయ్య,ఉగ్గం ఉపేంద్ర లింగరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు దుబ్బక యల్లం రాజు, రైతు కోఆర్డినేటర్స్ గౌసుద్దీన్, బీఆర్ఎస్ట్ నాయకులు. బంటు యాదగిరి పిట్టల జానీ, విప్లవ్ ప్రవీణ్ ,తదితరులు పాలుగోన్నారు

తిరుమలగిరి: ఉచిత విద్యుత్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మకు బీఆర్ఎస్ నాయకులు శవ యాత్ర చేసి జలాల్ పురం సబ్ స్టేషన్ ఎదుట దాహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి తెడ్డు భాస్కర్, మండల నాయకులు దాచపల్లి వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ యాకూబ్ నాయక్, రాఘవపురం గ్రామ సర్పంచ్ మహేష్, మామిడాల గ్రామ సర్పంచ్ బెదిడ కరుణాకర్ , జలాలపురం గ్రామ సర్పంచ్ కొమ్ము వెంకన్న, ఎంపీటీసీ రవి, రాము , మామిడాల గ్రామ శాఖ అధ్యక్షులు మందు రాము, జలల పురం గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీను, శ్రీనివాస్,రాఘవాపురం అధ్యక్షులు గొడుగు యాకన్న మామిడాల జలాల్ పురం లింగాల సురేష్, నాయకులు మరియు రైతులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

మొగిలిచర్ల రంగయ్య వర్ధంతి

నవతెలంగాణ- నేరేడుచర్ల



మండలకేంద్రంలోని సీపీఐ(ఎం) అరిబండి భవన్‌లో గురువారం మొగిలిచర్ల రంగయ్య 11వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆ పార్టీ సీనియర్ నాయకులు కుంకు తిరుపతయ్య పట్టణ కార్యదర్శి కొదమ గుండ్ల నగేష్ పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగయ్య సీపీఐ(ఎం) సభ్యునిగా, పట్టణ కార్యదర్శిగా తనదైన ముద్రవేశారని, ఈ ప్రాంత పార్టీ అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. ఈ రంగయ్య ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అనేగంటి. మీనయ్య పటాన్ జానీ బొల్లేపల్లి శీను, గుర్రం ఏసు, సట్టు. వెంకటేశ్వర్లు, కోదాటి సైదులు, తాడోజు. శ్రీను, మోష పాల్గొన్నారు.

ప్రభుత్వం రూ.లక్ష రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-మోత్కూరు



బీఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన రూ.లక్ష రుణమాఫీ వెంటనే చేయాలని రైతు సంఘం మండల కార్యదర్శి దడిపెల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ షేక్ అహ్మద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ రుణమాఫీ చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బ్యాంకుల్లో వడ్డీ పెరిగి అప్పు పెరిగిపోతుందని, రైతులకు బ్యాంకులు కొత్త రుణాలు ఇవ్వడం లేదన్నారు. వెంటనే రుణమాఫీ చేయడంతో పాటు సమగ్ర పంటల బీమా అమలు చేయాలని, ధరణిలో ఉన్న భూ సమస్యలనుపరిష్కరించాలని డిమాండ్ చేశారు. వర్షాలు పడక పెట్టిన విత్తనాలు మొలకెత్తక రైతులు తీవ్రంగానష్టపోయారని, ప్రభుత్వం రైతులకు ఉచితంగా విత్తనాలు సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పానుగుల రమేష్, పిట్టల చంద్రయ్య, తాటి రాములు, సివ్వయ్య తదితరులు పాల్గొన్నారు.

మెస్‌చార్జీలు అమలు చేయాలి

నవతెలంగాణ -భువనగిరి

జిల్లా వ్యాప్తంగా ఉన్న వెనుకబడిన తరగతుల సంక్షేమ హాస్టల్లో చదివే విద్యార్థులకు నోటు పుస్తకాలు, ప్రభుత్వం పెంచిన మెస్ చార్జిలను వెంటనే అమలుపరచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు డిమాండ్ చేశారు. గురువారం ఆ సంఘం జిల్లాకమిటీ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి యాదయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై నెల రోజులవుతున్నా హాస్టల్లో చదివే విద్యార్థులకు నోటు పుస్తకాలను ఇప్పటివరకు అందజేయలేదన్నారు. పేద విద్యార్థులైన వారు సొంత ఖర్చుతో నోటు పుస్తకాలు కొనలేని పరిస్థితి ఉన్నారు. వెంటనే నోట్‌పుస్తకాలు పంపిణీచేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చింతల శివ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, ఎస్ఎఫ్ఐ భువనగిరి పట్టణ నాయకులు నెలిగొండ సాయి, నెలిగొండ వినయ్, దొనకొండ కోటేష్ పాల్గొన్నారు.

బీసీల ప్లీనరీ జయప్రదం చేయండి

నవతెలంగాణ- వలిగొండ

ఈనెల 15న హైదరాబాదులో నిర్వహించనున్న బీసీల ప్లీనరీ జయప్రదం చేయాలని బీసీ సంఘం మండల నాయకులు కోరారు. గురువారం మండల కేంద్రంలో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి ,వరికుప్పల మధు, దిలీప్ కుమార్, నానుంచర్ల రమేష్, ఆజామ్ పెంటయ్య, గంజి మహేష్ ,ఆరిష్, తదితరులు పాల్గొన్నారు.

వివక్షకు గురవుతున్న విద్యా రంగం

నవతెలంగాణ- భువనగిరిరూరల్

రాష్ట్రంలో విద్యా రంగం వివక్షకు గురవుతోందని ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ అన్నారు. గురువారం మండలంలోని చందుపట్ల గ్రామంలో ఆయన విద్యార్థులను, గ్రామస్థులను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 40 వేల బడులుండగా కేవలం 6 శాతం బడుల్లో మాత్రమే విద్యా హక్కు చట్టం అమలు జరుగుతుందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి బడ్జెట్లో 10.89 శాతం బడ్జెట్ విద్యకు కేటాయించిన ప్రభుత్వం ,ప్రస్తుతం 6. 57 శాతం బడ్జెట్ మాత్రమే కేటాయించి, విద్యను వివక్షకు గురిచేస్తున్నందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు దంతూరి భాగ్య , జమ్ముల యమున, విద్యార్థుల తల్లిదండ్రులు దంతూరి కవిత, గాజరాజు రేణుక ,పావని పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ అధ్యక్షునిగా జగన్మోహన్ రెడ్డి

నవతెలంగాణ- భువనగిరి

స్థానిక వివేరా హోటల్ బుధవారం రాత్రి నిర్వహించిన సమావేశంలో రోటరీ క్లబ్ బోనగిరి అధ్యక్షులుగా పడంబడి జోహార్ మోహన్ రెడ్డి కార్యదర్శిగా పలుగుల ఆగేశ్వరరావులను ఎన్నుకున్నారు. కోశాధికారిగా నేమూరి అశోక్ కుమార్ గౌడ్ ,క్లబ్ డైరెక్టర్ల తో డాక్టర్ బుసిరెడ్డి శంకర్ రెడ్డి రోటరీ గవర్నర్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ చెన్న లక్ష్మణ్, వైద్యనాథ్, రోటరీ క్లబ్ సభ్యులు డాక్టర్ ఎంపల్ల బుచ్చిరెడ్డి చైర్మన్, న్యూ క్లబ్స్ డెవలప్మెంట్ జోన్ 2, గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి , శెట్టి బాలయ్య యాదవ్, బండారు శ్రీనివాసరావు, కరిపే నర్సింగ్ రావు మాజి కార్యదర్శి, ఆయా క్లబ్బుల మాజీ అధ్యక్షులు, భువనగిరి పోర్ట్, భువనగిరి సెంట్రల్ అధ్యక్ష కార్యదర్శులు, క్లబ్ డైరెక్టర్స్ పాల్గొన్నారు.

విపత్తుల జాగ్రత్తలపై శిక్షణ

నవ తెలంగాణ -భువనగిరిరూరల్

ప్రమాదకర విపత్తుల సంఘటనలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ స్పోర్ట్స్ ఎన్‌డీఆర్ఎఫ్ పదవ బెటాలియన్ విజయవాడ కి (20 మంది)తో కమాండర్ ముఖేష్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా సంక్షేమ శాఖ అధికారి, మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖల సహకారంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు యాదయ్య, అన్నపూర్ణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ -ఆలేరుటౌన్

పట్టణంలోని 4 వార్డు కు చెందిన గుడుగుల నరసింహ, కంసాని సురేష్, ఆరో వార్డు బహదూర్‌పేటలో పల్లె చంద్రమ్మ కుటుంబాలకు గురువారం కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో 50 కేజీల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎంఎ.ఎజాజ్, సింగిల్ విండో డైరెక్టర్ కట్టేగోముల సాగర్ రెడ్డి ,ఎక్స్ ఎంపీటీసీ జాయినుద్దీన్, శ్రీనివాస్, కాసుల భాస్కర్,కంసాని మహేష్, కృష్ణ, స్వామి, సుధాకర్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిష్టయ్యకు సన్మానం

నవతెలంగాణ- ఆలేరురూరల్

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నూతన బాధ్యతలు స్వీకరించిన మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన కోర్ కొప్పుల క్రిష్టయ్యను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపి రెడ్డి ,మండల వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ ,పాల సెంటర్ చైర్మన్ దారా సురేష్ ,యువజన విభాగం మండల అధ్యక్షులు ఐలి కృష్ణ, పాల సెంటర్ డైరెక్టర్ గంగరాజుల రామకృష్ణ, నాయకులు కోటగిరి వెంకటేష్ ,కొంతం రాజు, రేగల లింగం, యాదగిరి ,మధు ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



చెత్త తరలింపులో సర్పంచ్‌లు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

వారం రోజులుగా గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె చేస్తూ విధులకు హాజరు కాకపోవడంతో గ్రామాల్లో చెత్త పేరుకుపోవడంతో చెత్త సేకరణలో భాగంగా గురువారం మండల పరిధిలోని చెర్వుగట్టు సర్పంచ్ మల్గా బాలకృష్ణ స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ విధి విధి తిరుగుతూ చెత్త సేకరించారు. అదేవిధంగా పోతనేనిపల్లి గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ ఆది మల్ల లింగస్వామి, ఉప సర్పంచ్ ఆవుల ప్రవీణ్ బీంపాకా నరసింహ , వార్డు సభ్యులు , బాలపల్లి లింగయ్య ,బీంపాకా ఉమా , బీంపాకా దుర్గేష్, ఆదిమల్ల దుర్గమ్మ పాల్గొని వీధుల్లో ఉన్న చెత్తను తొలగించి ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యాడ్‌కు తరలించారు.



15న మార్కెట్ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలం అవంతిపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈనెల 15న మధ్యాహ్నం 2 గంటలకు మార్కెట్ చైర్మన్ డైరెక్టర్ల నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరుగుతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు తెలిపారు. గురువారం ప్రజాప్రతినిధులు, రైతు బంధు అధ్యక్షలు, సభ్యులులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే భాస్కర్ రావు మాట్లాడారు. ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతు బంధువు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా సభ్యులు కుందూరు వీర కోటిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ కుర్ర విష్ణు, అడవి దేవులపల్లి జెడ్పీటీసీ కుర్ర సేవానాయక్, ఫాక్స్ చైర్మెన్ రామకృష్ణ, డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు సైదులు యాదవ్, బాబాయా, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

నల్ల బెల్లం సరఫరా చేస్తున్న వ్యక్తిపై పీడీ యాక్ట్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్ల బెల్లం సరఫరా చేస్తున్న వ్యక్తిపై పీడి యాక్ట్ కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ బీ. సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సూపరింటెండెంట్ తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం, సక్రు తండా కు చెందిన రమావత్ నరేష్ అను వ్యక్తి పలుమార్లు నాటు సారాయి తయారీకి కావలసిన ముడి పదార్థాలు అయిన నల్ల బెల్లం, పటిక సరఫరా చేస్తూ పట్టుబడి, కేసులు నమోదు చేయబడిన పిదప కూడా, తిరిగి గత నెలలో పెద్ద మొత్తంలో నల్ల బెల్లం, పటిక నేరుగా మహారాష్ట్ర బెల్లం ఫ్యాక్టరీ నుండి డీసీఎం వాహనంలో అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డాడు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లగా బుధవారం నివారక నిర్బంధ చట్టం (పి. డి . యాక్ట్) క్రింద ఇట్టి వ్యక్తి పై డిటెన్షన్ ఆర్డర్ జారీ చేశారు. సదరు ముద్దాయి ని అదే రోజు చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించారు. భవిష్యత్తులో ఎవరైనా నాటు సారాయి తయారుచేసినా, నాటు సారాయి తయారీకి కావలసిన ముడి పదార్థాలు రవాణా చేసినా, నిల్వచేసినా, విక్రయించినా వారు ఎంతటి వారైనా ప్రభుత్వ ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్'

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

బీఆర్ఎస్ ప్రభుత్వం ఉచిత పథకాల పేరు చెబుతూ పూటకో మాట, గంటకో మాట మాట్లాడుతూ ప్రజలను మోసం చేస్తుందని టిడిపి నల్గొండ పార్లమెంట్ అధ్యక్షులు కసిరెడ్డి శేఖర్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తే టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు మాట్లాడినట్లు బిఆర్ఎస్ నాయకులు బురద చల్లడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయం దండగని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఎప్పుడు అనలేదని పేర్కొన్నారు. వ్యవసాయం తో పాటు యువతను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ఆ దిశగా అడుగులు వేశారే తప్ప మరొకటి కాదన్నారు. దేశంలోని వనరులను ఎలా సద్వినియోగం చేసుకోవాలో దిశ నిర్దేశం చేసిన గొప్ప నాయకుడు చంద్రబాబు అని పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం రైతులకుఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు. 24 గంటల ఉచిత కరెంటు, రైతుబంధు పేరుతో రైతులను మోసం చేస్తుందని ఆరోపించారు. ఈ సమావేశంలో పార్లమెంట్ అధికార ప్రతినిధి కూరెళ్ల విజయ్ కుమార్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి బక్కతోళ్ల ఇస్తారి, నల్గొండ పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, నల్గొండ పట్టణ ప్రధానకార్యదర్శి గోగుల నాగరాజు, జంపాల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

15 నుండి ఆర్థిక సాయం అందజేయాలి

- **బీసీ సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్**

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఈనెల 15వ తేదీ నుండి బీసీలకు ఆర్థిక సహాయం అందజేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. గురువారం బీసీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం పై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో కరీంనగర్ జిల్లా కేంద్రం నుండి మంత్రి పాల్గొనగా, హైదరాబాద్ రాష్ట్ర సచివాలయం నుండి బీసీ సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలోని బీసీలకు ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేయాలన్నారు. బీసీ కులవృత్తి, చేతి వృత్తిదారులకు 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేయుటకు లబ్ధిదారుల ఎంపిక తొలి విడత జాబితా పై కలెక్టర్లు, బీసీ సంక్షేమ అధికారులను జిల్లాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్నందున, వీరి నుంచి 119 నియోజకవర్గాల నుండి ప్రతినెల 50 మందికి చొప్పున లబ్ధిదారులను ఎంపిక చేసి ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం మాట్లాడుతూ, ప్రభుత్వము బీసీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించడానికి ప్రత్యేక దృష్టి సారించినందున జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సమన్వయంతో పని చేయాలన్నారు. నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా కొన్ని



నియోజకవర్గాలు రెండు లేదా మూడు జిల్లాల పరిధిలో ఉన్నందున, ఆయా నియోజకవర్గాల కేంద్రాలు ఏ జిల్లా పరిధిలోకి వస్తాయో ఆ నియోజక వర్గ ఎమ్మెల్యే లు, జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని ఆర్థిక సహాయం పంపిణీకి చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ, నల్లగొండ జిల్లాలో మొత్తం 40810 దరఖాస్తులు ఆన్లైన్లో నమోదు చేసుకున్నారని తెలిపారు. ఇందులో 11267 దరఖాస్తులు నియోజకవర్గాల వారిగా ఆర్థిక సాయం అందజేయుటకు కమిటీ నిర్ణయం మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇంకా 2348 దరఖాస్తులు ఎంపీడీవోల పరిధిలో పెండింగ్లో ఉన్నట్లు ఆయన వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో బీసీ వెల్ఫేర్ అధికారి ఖాజా నిజాం అలీ అఫ్సర్ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-నకిరేకల్

కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక మెయిన్ సెంటర్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో నకిరేకల్ విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. చందుపట్లలో రైతు వేదిక భవనం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిలు మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్, తరాల బలరాం, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పల్ రెడ్డి మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

చిట్యాల : తెలంగాణలో ఉచిత కరెంట్ సరఫరాపై కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ పరిధిలోని జాతీయ రహదారి ప్రక్కన గల సబ్ స్టేషన్ వద్ద బిఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ. యాదగిరిగౌడ్, ఎంపీపీ కొలను సునిత వెంకటేష్ గౌడ్, పలు గ్రామాల సర్పంచ్లు, ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కేతపల్లి : మూడు పంటలకు కరెంటు కావాలో మూడు గంటల కరెంటు కావాలో తెలంగాణ ప్రజలు నిర్ణయించుకోవాలని నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి అన్నారు. గురువారం కేతపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ సల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అద్యక్షుడు, కార్యదర్శి చిమాట వెంకన్న, వివిధ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిసాగర్ : రైతులకు ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిడిగం నాగయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ఆవుల నాసర్‌రెడ్డి, దేవాలయ చైర్మెన్ నాగెండ్ల వెంకట్‌రెడ్డి, మండల రైతు అధ్యక్షుడు పగడాల పెద్దిరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు శాగం అంజిరెడ్డి, నాయకులు శాగం కోటిరెడ్డి , వీరబోయిన మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : రైతులకు మూడు గంటలు కరెంటు చాలు అని కాంగ్రెస్ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గురువారం మండల పరిధిలోని నార్కట్పల్లి బ్రాహ్మణ వెల్లంల నక్కలపల్లి గ్రామాలలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట బిఆర్ఎస్ కార్యకర్తలు ధర్నాను నిర్వహించి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు యానాల అశోక్‌రెడ్డి, ఎంపీటీసీలు కనుకు అంజయ్య, మేకల రాజిరెడ్డి, ముత్తయ్య, సర్పంచులు యానాల మాధవి అశోక్‌రెడ్డి, ఈద మాధవి నరసింహ, మహేశ్వరం సతీష్, నాయకులు నడింపల్లి నరేష్, భాషాపాక రవికుమార్, యానాల సత్తిరెడ్డి, దోసపాటి విష్ణుమూర్తి, దుబ్బాక శ్రీధర్, పాల్గొన్నారు.



ముగిసిన ఎన్సీసీ క్యాండెట్ల శిక్షణ కార్యక్రమం

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్‌లోని కృష్ణానదిలో గత తొమ్మిది రోజుల నుండి నిర్వహిస్తున్న ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 100 మంది ఎన్‌సీసీ క్యాడేట్లకు 10 రోజులపాటు నిర్వహించిన నేవి శిక్షణ కార్యక్రమం గురువారంతో ముగిశాయి. ఈ శిక్షణ కార్యక్రమానికి ఎన్సిసి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మధుసూదన్‌రెడ్డి ముఖ్యఅతిథి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ ఎన్సీసి సెల్లింగ్ క్యాంప్ గత తొమ్మిది రోజులుగా నడుస్తుందని సెలింగ్ క్యాంప్ ఎన్సీసి లో ఒక భాగమని ఎన్సిసి లో వివిధ రకారకాల క్యాంప్స్ వుంటాయని ఎన్సిసిలో ప్రతి క్యాంప్ ప్రతి యాక్టివిటి క్యాండేట్ల లీడర్ షిప్,గ్రూప్‌లో ఎలా ప్రవర్తించాలి, ఒక టీంగా ఎలా పనిచేయాలనేది విద్యార్థులకు నేర్పిస్తుందని తెలిపారు. సెలింగ్ క్యాంప్ కూడా అంతా ఈజీ కాదని చాలా కష్టంతో కూడుకున్న టాస్క్ అని అన్నారు.విద్యార్థులు క్యాంపుకు వచ్చిన మూడు రోజుల్లో సెలింగ్ క్యాంప్ నేర్పిస్తామని వాటర్ లో ఎలా తేలాలి, ఎమర్జెన్సీ లో ఎలా తట్టుకోవాలని నేర్పిస్తారని ఆ తరువాత సెల్లింగ్ క్యాంప్ లో నేర్పించి విద్యార్థులకు నేవి అధికారుల పర్యవేక్షణలో స్వతంత్రంగా వదిలేస్తామని తెలిపారు. ఎన్సిసి విద్యార్థులకు ఎ.బి.సి సర్టిఫికెట్లు ఉంటాయని తెలిపారు.ప్రతి సర్టిఫికేట్ కు రాత పరీక్ష నిర్వహిస్తామని ఆ తరువాతనే సర్టిఫికేట్ అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేవీ అధికారులు మరియు ఎన్సిసి క్యాండిడేట్‌తో తదితరులు పాల్గొన్నారు.

నరసయ్య చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణంలోని పటేల్ నగర్ ప్రాంతానికి చెందిన దేవరశెట్టి మధుసూదన్ తండ్రి నరసయ్య సంవత్సరికం కార్యక్రమంలో గురువారం టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, నాయకులు ఎండీ.యూసుఫ్, పందిరి సతీష్ పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమ్మెకు ఎంపీపీ మద్దతు

నవతెలంగాణ-కట్టంగూర్

సమస్యల పరిష్కారం కొరకు పంచాయతీ కార్మికులు 8 రోజులుగా చేస్తున్న సమ్మెకు గురువారం స్థానిక ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య మద్దతు తెలిపి మాట్లాడారు. సమ్మెను శాంతియుతంగా నిర్వహించుకోవాలని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు మన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు పొన్న అంజయ్య నాయకులు నర్సింగ్ శీను, మేడి మైసయ్య, యాదమ్మ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ

పోటీ పరీక్షల కోసం ఉచిత స్టడీ హాల్ నిర్వహణ

- పురుషులకు మహిళలకు వేరువేరు స్టడీ రూమ్స్
- ప్రశాంత వాతావరణంలో చదువుకునే వీలు
- అందుబాటులో రిఫరెన్స్ మెటీరియల్



నవతెలంగాణ-నకిరేకల్

ప్రభుత్వం అత్యధిక సంఖ్యలో ఉద్యోగ నోటిఫికేషన్‌లు వెలువరించడంతో చాలా మంది పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. చాలా మంది యువత అప్పులు చేసి, ప్రయివేటు ఉద్యోగాలు మానుకుని.. ఏడాదికి పైగా ప్రిపరేషన్ కోసం చాలా ఖర్చు చేస్తున్నారు. ఇలాంటి వారి కోసం నకిరేకల్ పట్టణంలో ఫిబ్రవరి 1న వాసవి సేవా సమితి, లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాసవి కళాశాల వేదిక ఉచిత స్టడీ హాల్ ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలుస్తుంది.

నకిరేకల్‌లో ఫిబ్రవరి 1 న వాసవి సేవా సమితి, లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ సంస్థల ఆధ్వర్యంలో వాసవి కాలేజ్ వేదికగా ఉచిత స్టడీ హాల్ ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారు. వాసవి సేవ సమితికి చెందిన గదులు నిరుపయోగంగా ఉండటంతో వాటిని మరమ్మత్తు చేసి ఉచిత స్టడీ హాళ్లుగా మార్చారు. ప్రస్తుతం 40 నుండి 50 మంది స్టడీ హాలను ఉపయోగించుకుంటున్నారు. పండుగ రోజుల్లో కూడా స్టడీ హాల్ ఓపెన్ చేసి ఉంచుతున్నారు. లిటిల్ సోల్జర్స్ వాట్సప్ గ్రూప్ ద్వారా విద్యా, ఉద్యోగ సమాచారం అందజేస్తున్నారు.

స్టడీ హాల్‌లో రిఫరెన్స్ కోసం హిస్టరీ, ఎకనామిక్స్, రీజనింగ్, తెలంగాణ ఉద్యమానికి సంబంధించిన మొదలగు బుక్స్ ఏర్పాటు చేశారు. చదువుకోవటానికి వీలుగా బెంచీలు, కుర్చీలు, తాగు నీటి సౌకర్యం అందుబాటులో ఉంచారు. స్టడీ హాల్ లోపలనే కాకుండా.. బయట చెట్ల కింద కూడా బాగుండడంతో వచ్చి కూర్చొని చదువుకుంటున్నారు. విశాలమైన కళాశాల ప్రాంగణం ఉండటంతో ఎంత మంది వచ్చిన ఇబ్బందులు లేకుండా ఉంది. నిశ్శబ్ద ప్రశాంత వాతావరణంలో స్టడీ హాల్ నిర్వహణ వల్ల యువతకు ప్రోత్సాహంగా మారాయి. ఉదయం 6.30 నుండి రాత్రి 9.00 వరకు తెరిచి ఉంచుతున్నారు. చాలా మంది లంచ్ బాక్స్ తెచ్చుకొని ఇక్కడే లంచ్ చేసుకొని చదువుకుంటున్నారు. గురుకులంలో ఎక్కువ పోస్టు మహిళలకు సంబంధించిన పోస్టులు ఉండటంతో మహిళలు కూడా అత్యధిక సంఖ్యలో వచ్చి చదువుకుంటున్నారు. పురుషులకు, మహిళలకు వేర్వేరు స్టడీ హాల్ ఏర్పాటు చేయటంతో రోజూరోజూకు ఎక్కువ మంది వస్తున్నారని నిర్వహకులు తెలిపారు.

పోటీ పరీక్షలు పూర్తయ్యే వరకు నిర్వహణ



ఫౌండేషన్ ప్రతినిధి బ్రహ్మదేవర నరేష్

ప్రభుత్వ పోటీ పరీక్షలు పూర్తయ్యే వరకు స్టడీ హాల్స్‌ను నిర్వహిస్తాం. స్టడీ హాల్స్‌కు చాలామంది వచ్చి చదువుకోవడం సంతృప్తిని ఇచ్చింది. ప్రస్తుతం 40 నుండి 50 మంది వచ్చి చదువుకుంటున్నారు.

స్టడీ హాల్స్‌కు ఎక్కువ మంది రావడం సంతోషమే

కందగట్ల సందీప్ (నిర్వాహకుడు)



స్టడీ హాల్స్ నిర్వహణ ఉద్యోగార్థులకు ఉపయోగపడటం చాలా సంతోషకరం. రోజురోజుకు స్టడీ హాల్స్‌కు వచ్చే వారి సంఖ్య పెరుగుతుంది. అన్ని పరీక్షలు పూర్తయ్యే వరకు నిర్వహిస్తాం. స్టడీహాల్ ప్రారంభమయ్యి నేటికి 163 రోజులు పూర్తి అయ్యింది.

పంట సర్వే తనిఖీ

నవ తెలంగాణ -ఆత్మకూర్ ఎస్

మండలంలోని పాతర్ల పహాడ్ గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి నమోదు చేస్తున్న పంట సర్వే నుగురువారం జిల్లా వ్యవసాయ అధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సర్వే నెంబర్ ల వారీగా రైతులు వానాకాలం సాగు చేసిన వరి, పత్తి, వేరుశెనగ మొదలగు పంటల వివరాలు పక్కగా నమోదు చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దివ్య వ్యవసాయ విస్తరణ అధికారి సాహస్ రైతులు యాకూబ్ ఇతరులు పాల్గొన్నారు.



విశ్రాంతి ఉద్యోగుల భవనంకు భూమి దానం

నవ తెలంగాణ -నేరేడుచర్ల

ప్రభుత్వ శాఖలలో అనేక సేవలు అందించిన విశ్రాంత ఉద్యోగుల కార్యాలయం నిర్మాణానికి అవసరమైన భూమిని అందజేయడం ఆనందంగా వున్నదని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొనతం కృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని శ్రీ విజయ దుర్గా దేవి ఆలయంలో గురువారం తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు భవన నిర్మాణ స్థల దాత కొనతం కృష్ణారెడ్డి సంధ్య దంపతులకు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు కొనతం చిన్న వెంకటరెడ్డి,విశ్రాంత ఉద్యోగులు చావా వీరభద్రం, చింతకుంట్ల పూర్ణ చంద్రా రెడ్డి, పోరెడ్డి శ్రీరాంరెడ్డి,టిఆర్ఎస్ నాయకులు కొనతం సత్యనారాయణ రెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కొనతం సీతారాం రెడ్డి,రంగారెడ్డి జీలకర్ర రామస్వామి, బొడ్డుపల్లి సుందరయ్య,మెంచు శ్రీ రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ- తుంగతుర్తి

తుంగతుర్తి నియోజక వర్గ కేంద్రంలో ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహించే తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేల్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో పోరాడిన ఉద్యమకారులు మంద కృష్ణమాదిగ, తీన్మార్ మల్లన్న, జాజుల శ్రీనివాస్ గౌడ్ నాతో పాటు వివిధ మేధావులు విద్యావంతులు పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో పాల్వాయి నాగరాజు సాబది వాసుదేవ రెడ్డి, చామకురి శ్రీనివాస్, సత్తి రెడ్డి ,మద్దెల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కల బెడద నివారించాలని వినతి

నవ తెలంగాణ -ఆలేరు టౌన్

ఆలేరు పట్టణంలో కుక్కల బెడదను నివారించాలని కోరుతూ నాలుగో వార్డ్ కౌన్సిలర్ సంఘ భూపతి ఆధ్వర్యంలో గురువారం కమిషనర్ చక్రపానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంతుల శంకర్, ఆనందు , యాదగిరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణపై అవగాహన

నవతెలంగాణ-తిరుమలగిరి

ఈ నెల 20న నిర్వహించే జాతీయ నులి పురుగులు నివారణా కార్యక్రమం పై గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మల్లెల వందన ఆరోగ్య సిబ్బందికి, ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులకు, అంగన్వాడీ టీచర్లకు, ఆశ కార్యకర్తలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మాలోతు బిచ్చు నాయక్, ఎం ఈ ఓ శాంతయ్య, సూపర్ వైజర్ స్వరూప కుమారి,ఖైరున్నిస బేగం, పల్లె దవాఖానా డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది,ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నవ తెలంగాణ -నూతనకల్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ జీపీ కార్మికులు గురువారం మండల కేంద్రంలో బోనాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

ఎస్సై నర్సింగ్ వెంకన్నగౌడ్‌కు సత్కారం

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలానికి నూతనంగా వచ్చిన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన నర్సింగ్ వెంకన్న గౌడ్‌ను తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి, సర్దార్ సర్వాయి పాపన్న షీల్డ్ అందించేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు, మండల అధ్యక్షుడు పొడిశెట్టి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు అబ్బగాని కాశయ్య, బోడ సైదులు, బోడ పరశురాములు, బెల్లంకొండ డాంగే, కప్పల సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షులు మామిడి సర్వయ్య మేకపోతుల రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న మృతి బాధాకరం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

వెంకన్న మృతి బాధాకరమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన కొత్త వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా గురువారం ఆయన దశదిన కర్మకు హాజరై వెంకన్న చిత్రపటానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పోకల రాములు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం ఖైతాపురం గ్రామానికి చెందిన తగరం స్వప్న అనారోగ్యానికి గురైంది. వైద్య ఖర్చుల కోసం గురువారం పట్టణకేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్టు చైర్మెన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో రూ.15వేలను ట్రస్టు కార్యదర్శి ఎమ్.ఎ.ఖయ్యుమ్ స్వప్న కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీకి చెందిన నిరుపేద కార్యకర్తలకు రాజీవ్ ట్రస్టు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముప్పిడి సైదులుగౌడ్, గోపి సుధాకర్, మల్కాపురం నర్సింహ, చామకూర రాజయ్య పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ -తుర్కపల్లి

మండలంలోని గొల్లగూడెం గ్రామంలో ఎస్‌డిఎఫ్ నిధులతో మంజూరైన సీసీ రోడ్డు పనులకు గురువారం ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, జెడ్పీవైస్ చైర్మెన్ ధనావత్ బిక్కు నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనా పాండు, బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి ,నాయకులు బానోతు భాస్కర్ నాయక్, బాలు నాయక్, పాండు నాయక్ ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

నవతెలంగాణ -తుర్కపల్లి

మండలంలోని కొత్త బావి తండాకు చెందిన బానోత్ లక్ష్మికి రూ.60 వేల సహాయ నిధి చెక్కును గురువారం ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్ ,జెడ్పీ వైస్ చైర్మెన్ ధనవత్ బిక్కు నాయక్ పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు పిన్నపరెడ్డి నరేందర్ రెడ్డి, పిఎసిఎస్ సింగిరెడ్డి నరసింహారెడ్డి ,నాయకులుబానోత్ భాస్కర్ నాయక్, బాలు నాయక్, పాండు నాయక్, పాల వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ చెక్కులు అందజేత

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం సహాయ నిధి ద్వారా ఆనారోగ్యంతో ఉన్న వారికి మొత్తం 7లక్షల రూపాయల విలువగల చెక్కులను గురువారం జిల్లా కేంద్రంలో భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి అందజేశారు. వలిగొండ మండలం నాగారం గ్రామానికి చెందిన అంజలి తండ్రి అరుణ్ కుమార్ కు రూ.3లక్షలు, వెల్వర్తి గ్రామానికి చెందిన కులుకూరి సాయి కుమార్‌కు 2.5 లక్షలు, భువనగిరి మండలం అనాజ్ పూర్ గ్రామానికి చెందిన స్వామికి 1.5 లక్షల రూపాయల ఎల్ఓసీ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనపురి కవిత, మండల అధ్యక్షులు జనగాం పాండు, నరాల వెంకటస్వామి యాదవ్, గుండెబోయిన సురేష్ యాదవ్ లు పాల్గొన్నారు.

భీమాకోసం దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-మునగాల

కొత్తగా పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు రతు భీమా పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బాణోత్ అనిల్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్18 వరకు పాస్ పుస్తకాలు పొందిన రైతు లు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. 18 నుంచి 59 సంవత్సరాలలోపు రైతులు మాత్రమే ఈ పథకానికి అర్హులని తెలిపారు. వచ్చే నెల 5వతేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.